బుధ వారం
29-03-2023
సంపుటి - 08,
సంచిక - 282
పేజీలు - 4
వెల రూ. 5/-
Telangana
Andhra Pradesh
CEO & Editor : G. PRUDHVIRAJ

RNI NO: TELTEL/2016/73311
www.samasamajam.in

# సమ సమాజం

SAMA SAMAJAM TELUGU DAILY
తెలుగు దిన పత్రిక

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Warangal, Medak, Karimnagar, Kammam, Vishakapatnam, Vijayawada, Ongole

## దోపిడి సొమ్ముతో చల్లమల్ల కుటిల రాజకీయాలు

### మునుగోడుకు శనిలా దాపరించిన కాంట్రాక్టర్లు






❑ మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థులుగా బడా కాంట్రాక్టర్లు, పెట్టుబడిదారులు వచ్చి డబ్బూ, మద్యంతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయాలని చూస్తున్నారు. అవినీతి సొమ్ముతో కోట్లు కూడబెట్టి అధికారాన్ని చేజిక్కించుకోవాలని చూస్తున్నారు. ఎన్నికల్లో పోటీ చేయాలంటే కోట్లాది రూపాయలను ఖర్చు పెట్టే లీడర్లు కావాలనే రీతిలో ఓటర్లు ఆలోచించడం దురదుష్టకరం. ఇలాంటి ఆలోచన ధోరణి ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు వంటిది. ఓటు చైతన్యం తెలుసుకోని ప్రజలు.. రాజకీయ చతురతను కోల్పోతున్నారు. సామాన్యుడు సహితం ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చెయ్యవచ్చు అనే విషయాన్ని మరిచి, తను నిలిచున్న కొమ్మను తానే నరికేసుకునేటట్లు వ్యవహిస్తున్నారు. అవినీతి, అక్రమాలకు పాల్పడి కోట్లు కూడబెట్టిన బడా కాంట్రాక్టర్లే ఎమ్మెల్యేలుగా పోటీ చేయాలనే ధోరణిలో ప్రజలు ఆలోచించడం ఆందోళన కలిగించే అంశం.

**హైదరాబాద్, మార్చి 28 (సమ సమాజం):** మునుగోడు నియోజకవర్గ మండల అధ్యక్షుల నియామకం వివాదాస్పదంగా మారింది. ఏకపక్ష ధోరణతో పాల్వాయి స్రావంతిని రాజకీయంగా ఇబ్బందులకు గురిచేయాలనే దురుద్దేశంతో కమిటీలను ఆగమేఘాలమీద ప్రకటించడం సరైనది కాదని, చల్లమల్ల దురుద్దేశంతో కమిటీలను ప్రకటింప చేశారని పాల్వాయి స్రావంతి అన్నారు. ఈ క్రమంలో మునుగోడు కాంగ్రెస్ రాజకీయ పరిణామాలు ఆసక్తిగా తెరకెక్కుతున్నాయి.

ఈ నేపద్యంలో ఇరు నేతల మధ్య కోల్డ్ వార్ ప్రారంభమైంది. కమిటీల ఏర్పాటు విషయమై పాల్వాయి స్రావంతి పార్టీ పెద్దల దగ్గర మల్లగుల్లాలు పడుతున్నట్లు తెలుస్తుంది. వారు సానుకూలంగా స్పందిచారని, వేసిన కమిటీల పరిశీలన చేసి తగిన చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారని తెలిపినట్లు విశ్వసనీయ సమాచారం. నేడు రేవంత్ హైదరాబాద్‌కు రానున్న నేపధ్యంలో కమిటీల విషయంపై రేవంత్‌కు ఫిర్యాదు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. రేవంత్ స్పందిచని పక్షంలో హైకమాండ్‌కు లేఖ రాసే యోచనలో ఉన్న సమాచారం.

● **నేడు హైదరాబాద్‌లో రేవంత్‌ను కలిసేందుకు చల్లమల్ల ఏర్పాట్లు**

కాంగ్రెస్ పార్టీ టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపేందుకు నేడు హైదరాబాద్‌కు చల్లమల్ల కృష్ణారెడ్డి సారధ్యంలో నూతన అధ్యక్షులతో కలిసి వస్తున్నారని తెలుస్తుంది. చల్లమల్ల క్రిష్ణారెడ్డి డబ్బుతో పార్టీ వ్యవహారాన్ని చక్కబెట్టి, పార్టీ అధ్యక్షులకు భారీ ఆఫర్లు ప్రకటిస్తున్నారని తెలుస్తుంది. పార్టీలో నూతన ఉత్సాహన్ని నింపేందుకు పసందైన విందు, వినోదాలు ఏర్పాటు చేస్తున్నట్లు సమాచారం.

ఇదిలా ఉంటే హైకమాండ్ ఆదేశాలను పరిగణలోకి తీసుకొని మునుగోడు నియోజకవర్గంలో అధికారికంగా నూతన కమిటీలలో చేర్పులు మార్పులు చేసేందుకు పాల్వాయి స్రావంతి సన్నహాలు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

**సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న నేపద్యంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో శరవేగంగా రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. టీపీసిసి అధ్యక్షుడు రేవంత్ తన అనుచర వర్గానికి పార్టీ టికెట్‌లు ఇచ్చుకునేందుకు ఇప్పటి నుంచే దారులు వేసుకునేందుకు ఎత్తులు వేస్తున్నారని పొలిటికల్ సర్కిల్లో హాట్ టాపిక్‌గా కోడై కూస్తుంది. గాంధీభవన్ సాక్షిగా రేవంత్ వర్గం వర్సెస్ సీనియర్ కాంగ్రెస్ వర్గంగా కుమ్ములాటలు కొనసాగుతున్నాయి. అందులో భాగంగా మునుగోడు నియోజకవర్గం అనధికారిక బాధ్యతలు తీసు కొన్న చల్లమల్ల కృష్ణారెడ్డి అన్నీ తానై పార్టీ క్యాడర్‌ను ఆకర్షించే పనిలో పడ్డారు.**

**మునుగోడు కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ పాల్వాయి స్రావంతిని పక్కకు పెట్టేం దుకు శతవిధాలుగా ప్రయత్నాలు చేస్తున్నా కృష్ణారెడ్డికి సాధ్యపడటం లేదు. ఎన్నో ఏండ్లుగా పార్టీని నమ్ముకొని కార్యకర్తలు స్రావంతి వెంట నిలిచారు. అవకాశవాద నేతలు గత ఎన్నికల్లో తాయిలాలను ఎరవేసినా తలొగ్గని కార్యకర్తలు ఉండటం వల్ల స్రావంతికి బలం, బలగం మెండై ఉన్నారు.**

## పేపర్ లీకేజీలో కెసిఆర్ కుటుంబం పాత్ర

### రోజురోజుకూ బలపడుతున్న అనుమానాలు



### కమిషన్ తరపున కెటిఆర్ వకాల్తా పుచ్చుకున్నారు

### ఇదే అనుమానాలకు తావిస్తోంది: ప్రవీణ్ కుమార్

**హైదరాబాద్, మార్చి 28 (సమ సమాజం):** పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేపర్ లీకేజీపై మంత్రి కెసిఆర్ కుటుంబానికి సంబంధం ఉందని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మరోమారు ఆరోపించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి మరోసారి ప్రశ్నలు సంధించారు. మొదటి నుంచి తాము చెబుతున్నట్లుగానే కేసీఆర్ కుటుంబానికి పేపర్ లీకేజీకి సంబంధం ఉందన్న విషయం రోజురోజుకు మరింత బలపడుతోందని చెప్పారు. ఐటీశాఖకు పేపర్ లీకేజీ కుంభకోణానికి ప్రత్యక్ష సంబంధం ఉందన్న విధంగా కేటీఆర్ మాట్లాడుతున్నారని అనుమానం వ్యక్తం చేశారు. తన పీఏను కూడా కేటీఆర్ అహంకారపూరితంగా మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు సంబంధం లేదంటూనే టిపిఎస్సీ తరపున కేటీఆర్ వాకాల్తా పుచ్చుకుని మాట్లాడుతున్నారని ఆరోపించారు. మొదటి నుంచి కూడా పేపర్ లీకేజీ వ్యవహారాన్ని మంత్రులు చాలా చిన్న సమస్యగా చూపిస్తున్నారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. టిపిఎస్సీకి, కేటీఆర్‌కు సంబంధం ఉందని తన మాటల ద్వారానే తెలుస్తోందని చెప్పారు. పేపర్ లీకేజీ బయటపడక ముందు, బయటపడిన తర్వాత కూడా చైర్మన్ జనార్ధన్ రెడ్డి.. కేటీఆర్ కు డేటా ఇస్తున్నారా..? అని ప్రశ్నించారు. ఈ అంశాన్ని చాలా చిన్నదిగా చూపిస్తూ.. కేసును పక్కదోవ 3వ పేజీలో...

## ఇల్లుతో ఎంతో అనుబంధం ఉంది


### అయినా ఖాళీ చేస్తానని వెల్లడించిన రాహుల్

**న్యూఢిల్లీ, మార్చి 28 (సమసమాజం):** కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ.. ఎంపీగా అనర్హత వేటు పడిన తర్వాత ఢిల్లీలోని తన బంగ్లాను ఖాళీ చేయాలని లోక్‌సభ సెక్రటేరియట్ ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో ఇల్లు ఖాళీ చేయాలన్న నోటీసుకు కట్టుబడి ఉంటానని రాహుల్ గాంధీ లోక్‌సభ సెక్రటేరియట్ కు లేఖ రాశారు. 'గత నాలుగు సార్లు లోక్‌సభకు ఎన్నికైన సభ్యునిగా, నేను ఇక్కడ గడిపిన ఆనందకరమైన జ్ఞాపకాలకు ప్రజలకు ఎంతో రుణపడి ఉన్నాను' అని రాహుల్ గాంధీ లేఖలో తెలిపారు. నా హక్కులకు భంగం కలగకుండా, మీ లేఖలో ఉన్న వివరాలకు కట్టుబడి ఉంటాను అని స్పష్టం చేశారు. ఈ లేఖను లోక్‌సభ సెక్రటేరియట్ ఎంఎస్ బ్రాంచ్ డిప్యూటీ సెక్రటరీకి ఫార్వార్డ్ చేశారు. రాహుల్ గాంధీపై ఎంపీగా అనర్హత వేటు పడిన రెండు రోజుల్లోనే కేంద్రం మరో కీలక నిర్ణయాన్ని వెలువరించింది. వయనాడ్ నియోజకవర్గం ఎంపీగా ఉన్నప్పుడు రాహుల్ గాంధీకి కేటాయించిన ఇంటిని 3వ పేజీలో...



## అత్యంత సుందరంగా హైదరాబాద్ అభివృద్ధి

### చెరువుల అభివృద్ధితో సుందరకీరణ



● కార్పోరేట్ రెస్పాన్స్‌బిలిటీ కింద చెరువుల అభివృద్ధి
● చెరువుల్లో పట్టా భూములు ఉంటే మరోచోట కేటాయింపు
● పలు కంపెనీ ప్రతినిధులతో మంత్రి కెటిఆర్ వెల్లడి

**హైదరాబాద్, మార్చి 28 (సమసమాజం):** హైదరాబాద్ సుంపదరీకరణ..అందర్జాతీయ స్థాయి అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి కేటీఆర్ వెల్లడించారు. ఇందుకు అనేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సీఎస్ఆర్ నిధులతో హైదరాబాద్‌లో చెరువుల అభివృద్ధి చేపట్టనున్నామని మంత్రి కేటీఆర్ వెల్లడించారు. ఇప్పటికే దుర్గం చెరువు టూరిస్ట్ స్పాట్ గా మారిందని అన్నారు. మరో 50 చెరువుల అభివృద్ధికి కార్పొరేట్ సంస్థలతో ఒప్పందం జరిగిందని స్పష్టం చేశారు. నగరంలో చెరువుల బ్యూటిఫికేషన్, వాటి సంరక్షణ కోసం పలు కార్పొరేట్ సంస్థలు ముందుకు వస్తున్నాయన్నారు. ఇందులో భాగంగా మంగళవారం 50 చెరువులను కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద డెవెలప్ చేస్తామని ముందుకు వచ్చిన సంస్థలతో హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ ఒప్పందం చేసుకుంది. ఒప్పంద పత్రాలను ఆ సంస్థలకు మంత్రి కేటీఆర్ అందజేశారు. అనంతరం ఖాజాగూడ పెద్ద చెరువు అభివృద్ధి పనులను మంత్రి కెటిఆర్ ప్రాంభంచారు. ఈ అభివృద్ధి పనులు సామాజిక బాధ్యతతో చేయడమే తప్ప.. ఇందులో ఏలాంటి రాజకీయాలు లేవని కేటీఆర్ తెలిపారు. ఇలా జీహెచ్ఎంసీపరిధిలోని చెరువులన్నింటినీ అన్ని రకాల అత్యాధునిక వసతులతో చెరువులను అభివృద్ధి చేస్తున్నట్లు రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. హైదరాబాద్ లోని చెరువులను అభివృద్ధి చేస్తున్నాం. కుటుంబ సమేతంగా సేద తీరడానికి అనువుగా చెరువులను అభివృద్ధి చేయాలని నిర్ణయించామని కేటీఆర్ తెలిపారు.సీఎస్ఆర్ నిధులతో జీహెచ్ఎంసీ పరిధిలోని 25, హెచ్ఎండీఏ పరిధిలోని 25 చెరువుల అభివృద్ధికి చేయూతనిచ్చేందుకు సిద్ధమయ్యాయి. ఈ క్రమం నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్న వివిధ నిర్మాణ రంగ సంస్థల ప్రతినిధులకు ఒప్పంద పత్రాలను కేటీఆర్ అందించారు. హైదరాబాద్ నగరానికి 440 పైచిలుకు సంవత్సరాల చరిత్ర ఉంది. హైదరాబాద్‌లో 1908లో మూసీ నదికి వరదలు వచ్చిప్పుడు.. నాటి నిజాం మోక్షగుండం విశ్వేశ్వరయ్యను పిలిచి మాట్లాడారు. ఈ నగరం బాగుండాలంటే.. భవిష్యత్‌లో వరదల ముప్పు రాకుండా సమన్వయం చేయాలని ఇంజినీరింగ్ ప్రణాళిక ఇవ్వాలని విశ్వేశ్వరయ్యను కోరారు. ఆ క్రమంలో వచ్చిందే హిమాయాత్ సాగర్, ఉస్మాన్ సాగర్. 1920లో గండిపేట్ పూర్తయింది. 94 శాతం నీళ్లు గ్రావిటీ ద్వారా మూసీలో కలుస్తున్నాయని తెలిపారు. జులై నాటికి హైదరాబాద్‌లో వందశాతం మురుగు నీరు శుద్ధి చేస్తాం. దేశంలోనే వంద శాతం మురుగునీటి శుద్ధి చేసే నగరంగా హైదరాబాద్ నిలుస్తుంది అని కేటీఆర్ పేర్కొన్నారు. హైదరాబాద్ రూపురేఖలు మారిపోయాయని కేటీఆర్ గుర్తు చేశారు. జీహెచ్ఎంసీ, ఓఆర్ఆర్ పరిధిలో 155 చెరువులు ఉన్నాయి. దుర్గం చెరువు అభివృద్ధి చెందిన తర్వాత టూరిస్టులు అధికంగా వస్తున్నారు. సినిమా షూటింగ్‌లు కూడా చాలా అయ్యాయి. ఇటీవల హైదరాబాద్ సందర్శించిన ప్రముఖులు విదేశాల్లో ఉన్నామా అని ఆశ్చర్యపోతున్నారు. ఇది మన నగరం.. ఎంత గొప్పగా అభివృద్ధి చేసుకుంటే అంత 3వ పేజీలో...

## తీన్మార్ మల్లన్నకు కోర్టులో చుక్కెదురు

### బెయిల్ ఇవ్వడానికి రంగారెడ్డి కోర్టు నిరాకరణ




**హైదరాబాద్, మార్చి 28 (సమసమాజం):** 'క్యూ న్యూస్' యూట్యూబ్ చానల్ యజమాని తీన్మార్ మల్లన్న కు రంగారెడ్డి కోర్టులో చుక్కెదురైంది. బెయిల్ ఇవ్వడానికి కోర్టు నిరాకరించింది. గత మంగళవారం రాత్రి మేడిపల్లి పోలీసులు, ఎస్‌వోటీ పోలీసులు కలిసి ఫిర్జాదిగూడ-వరంగల్ జాతీయ రహదారిపై వాహనాల తనిఖీ చేస్తున్నారు. అదే సమయంలో మరికొంత మంది సివిల్ డ్రెస్‌లో ఉన్న ఎస్‌వోటీ పోలీసులు అక్కడికి కొద్దిదూరంలో కటాఫ్ డ్యూటీ చేస్తున్నారు. అదే ప్రాంతంలో క్యూ న్యూస్ ఉండడంతో తమ కార్యాలయం ముందు గుర్తుతెలియని వ్యక్తులు రెక్కీ నిర్వహిస్తునట్లు అనుమానించి కొంతమంది పోలీసులను బెదిరించి గదిలో బంధించారు. సమాచారం తెలిసి అక్కడే విధుల్లో ఉన్న మరో పోలీస్ బృందం క్యూ న్యూస్ కార్యాలయానికి వెళ్లి బందీలుగా ఉన్న సిబ్బందిని తమ విడిపించుకోవడంతోపాటు పోలీసులని తెలిసీ దాడి చేసిన క్యూ న్యూస్ ప్రతినిధులను అదుపులోకి తీసుకున్నారు. తీన్మార్ మల్లన్న కేసులో 8 మంది నిందితులుగా ఉన్నట్లు పోలీసులు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు. ఈ కేసులో ఆరుగురు అరెస్టు కాగా మరో ఇద్దరు పరారయ్యారన్నారు. ఎస్‌వోటీ కానిస్టేబుల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మల్లన్న టీమ్‌పై 3వ పేజీలో...

## పోలీసు ఉద్యోగాలకు నియామక ప్రక్రియ

### హాల్ టిక్కెట్లు డౌన్ లోడ్ చేసుకుపే వెసలుబాటు




**హైదరాబాద్, మార్చి 28 (సమసమాజం):** రాష్ట్రంలో పోలీసు ఉద్యోగాలకు నియామక ప్రక్రియ కొనసాగుతున్నది. ఎస్‌సీటీ పీసీ , ఎస్‌సీటీ పీసీ పోస్టులకు ఏప్రిల్ 2న రాత పరీక్ష నిర్వహించనున్నట్లు తెలంగాణ స్టేట్ లెవల్ పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు ప్రకటించింది. 2వ తేదీన ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఎస్‌సీటీ పీసీ(డ్రైవర్) పోస్టులకు, మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు ఎస్‌సీటీ పీసీ(మెకానిక్) పోస్టులకు రాత పరీక్ష నిర్వహించనున్నారు. ఈ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లను మార్చి 28 నుంచి మార్చి 31వ తేదీ 3వ పేజీలో...

## సంపాదకీయం

# పార్లమెంట్‌కు జవాబుదారీ ఎవరు?



పృద్విరాజ్ గోసుకొండ
ఎడిటర్

పార్లమెంటు సమావేశాలు సజావుగా సాగక పోవడానికి కారణాలు ఏవైనా..చాలా సందర్భాలలో ప్రస్తుత బిజెపి ప్రభుత్వమే కారణంగా చెప్పుకోవాలి. వారికి పార్లమెంటులో చర్చించడం..సమాధానం చెప్పడం.. నిర్ణయాలు తీసుకోవడం అన్నది లేకుండా పోయింది. ఈ బడ్జెట్ సమావేశాలు కూడా ఇలా వృథా కావడానికి కేవలం అధికార పక్షానిదే పూర్తి బాధ్యతని చెప్పకతప్పదు. ముఖ్యంగా మోడీ ప్రధాని అయిన తరవాత పార్లమెంట్‌లో చర్చలకు అవకాశం లేకుండా పోయింది. సమస్య ఏదైనా దాటవేసే ధోరణిని అవలంబిస్తు న్నారు. చర్చించి ప్రజలకు మంచి సందేశం ఇవ్వాలన్న లక్ష్యం లేకుండా పోతోంది. పార్లమెంట్ ప్రజల సొత్తు అన్న విషయం గుర్తించడం లేదు. నిజానికి పార్లమెంటులో ప్రతిష్టంభన సృష్టించడంలో ప్రతిపక్షం కీలక పాత్ర పోషిస్తుంటుంది. ప్రభుత్వ మొండి వైఖరికి వ్యతిరేకంగా అనేక అత్యవసర సమస్యలపై చర్చించాలనే డిమాండ్‌తో నిరసనలు చేపట్టడం...పార్లమెంట్ స్తంభించడం గతంలో చూశాం. కానీ ఈ 9 ఏళ్ల కాలంలో మాత్రం అంటే మోడీ హయాంలో పార్లమెంటు కార్యకలాపాలను స్తంభింపజేసే బాధ్యతను ప్రధాని మోడీ, ఆయన అనుచరగణం చేస్తోంది. గొప్పగా చెప్పుకున్న అగ్రి చట్టాలపై ఎక్కడా ఒక్కసారి చర్చించలేదు. వాటిని రద్దు చేసినప్పుడు కూడా చర్చించలేదు. చట్టాలు మంచివైతే ఎందుకు మంచివో చర్చించలేదు. రద్దు చేస్తే ఎందుకు రద్దుచేశారో కూడా చర్చించలేదు. ఇలా పార్లమెంటుకు జవాబుదారీగా ఉండాల్సిన ప్రభుత్వం దానిని విశ్వాసం లోకి తీసుకోవడం లేదు. ఒకప్పుడు పార్లమెంటులో సమస్య ఏదైనా హుందాగా చర్చలు సాగేవి. ప్రభుత్వాలు స్పందించేవి. సమాధానం దొరికేది. కానీ ఇప్పుడు అర్థం మారిపోయింది. ప్రస్తుత

పార్లమెంటు ఉభయ సభల్లోనూ అధికార పార్టీకి మెజారిటీ ఉంది. లోక్‌సభలో మెజారిటీ భారీగా ఉంది. దాంతో తమకు తిరుగులేదన్న అహంకారం అధికారపక్షంలో ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. అప్పుడప్పుడు సభకు వచ్చే ప్రధాని మోడీ తన మాటలతో ప్రత్యర్థులను దెబ్బకొట్టేందుకు ప్రయత్నించడం కూడా అల వాటు చేసుకున్నారు. అధికార పార్టీ అభీష్టం మేరకు మాత్రమే సభ సాగుతుందన్న సందేశాన్ని ఇస్తున్నారు. సభ అంటే అధికార, విపక్ష సభ్యులదన్న స్ఫురణ లేకుండా పోతోంది. పార్లమెంటును గందరగోళ పరిస్థితిలో ఉంచేందుకు బిజెపి ఎల్లవేళలా ప్రయత్నిస్తూనే ఉంది. ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, వాజ్‌పేయ్, పివి నరసింహారావు,చంద్రశేఖర్ వంటి ఉద్దండులు కూడా పార్లమెంటులో చర్చకు అధిక ప్రాధాన్యం ఇచ్చేవారు. ఇప్పుడు మాత్రం ఇలా ఎందుకు జరుగుతుందో చాలా మందికి అర్థం కావడంలేదు. నిజానికి మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి అధికార పక్షం పార్లమెంట్‌ను తన ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటోంది. ప్రతిపక్షాల గొంతు నొక్కడం అంటే అసలు వారిని మాట్లాడకుండా చేయడం జరుగుతోంది. పార్లమెంటులో ఏ అంశంపై చర్చ జరగాలనేది ప్రభుత్వమే నిర్ణయిస్తున్నది. ప్రతిప క్షాలు ఎంత సమయం మాట్లాడాలనేది కూడా ప్రభుత్వమే నిర్ణయిస్తోంది. దేశానికి ఎంతో ప్రాధాన్యత ఉన్న అంశాలపై చర్చ జరగాలని ప్రతిపక్షాలు కోరుతున్నా వాటిపై చర్చకు అవకాశం దక్కడం లేదు. ప్రధానంగా ప్రధాని మోడీకి నచ్చని ఏ అంశం మీదా పార్లమెంటులో చర్చకు అనుమతించడంలేదు. ఈ బడ్జెట్ సమావే శాలనే తీసుకుంటే రెండు దఫాల్లోనూ చర్చలు లేకుండా ముగిసి పోతున్నాయి. ఆదానీ విషయంలో అస్సలు చర్చకు ప్రభుత్వం సుముఖంగా లేదు. అలాగే మోడీని నిలదీసే దమ్ము బిజెపి నేతలకు లేదు. ఆదర్శాలు వల్లిస్తున్న మోడీ పార్లమెంటులో మాత్రం చర్చించడం..సమాధానం చెప్పడం అన్న రెండు విషయాల్లో దూరంగా ఉంటున్నారు. అదానీ గ్రూపు పాల్పడిన మోసానికి సంబంధించి దేశవ్యాప్తంగా గందరగోళం నెలకొన్న తరుణంలో ఈ విషయమై చర్చించాలని ప్రతిపక్షాలు పట్టుబడుతున్నా చర్చించకుండా..

పార్లమెంటును వాయిదా వేస్తూ పోతున్నారు. అదానీతో మోడీకి ఉన్న సాన్నిహిత్యంపై కూడా ప్రజల్లో అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అనేక అనుమానాలు కూడా ఉన్నాయి. ప్రజల ప్రశ్నలకు పార్లమెంటులో మోడీ స్వయంగా సమాధానం చెప్పాలని ప్రతిపక్షాలు కోరుతున్నాయి. పార్లమెంటరీ కమిటీ విచారణ చేపసట్టాలని కూడా కోరుతున్నాయి. చర్చ జరిగితే నిజాలు బయటకు వస్తాయి. నిజాలు బయటకు రావడం ప్రభుత్వానికి ముఖ్యంగా మోడీకి ఇష్టం లేదు. అందుకే ప్రభుత్వం అదానీపై ఎలాంటి చర్చను కోరుకోవడం లేదు. అందుకే మోడీ సూచనల మేరకు మంత్రులు, పార్లమెంటు సంభ్యులు చర్చను పక్కకు పెట్టారు. పార్లమెంట్ లో ఇష్టానుసారం ప్రవర్తిస్తూ సభకు అంతరాయం కలిగిస్తున్నారు. ఇదే సమయంలో రాహుల్ బ్రిటన్‌లో ఏదో మాట్లాడారన్న సాకుతో మాత్రం క్షమాపణలకు పట్టుబట్టారు. ముందు రాహుల్ క్షమాపణ చెప్పాలని పట్టు బట్టారు. ఆదానీపై చర్చకు వారు డిమాండ్ చేస్తే అధికార పక్షం రాహుల్‌పై చర్చకు తెరతీసింది. చివరకు కోర్టు తీర్పుతో ఆగమేఘాలమీద రాహుల్‌ను అనర్హుడిగా ప్రకటించే వరకు నద్రపోలేదు. పార్లమెంటును సక్రమంగా నడపాల్సిన బాధ్యత ఉన్నవారు..ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన వారు.. చేయాల్సిన పనేనా అన్నది ప్రజలు ఆలోచించాలి.ఇలాంటి వారే ప్రజాస్వామ్యం గురించి గొపపగా మాట్లాడుతున్నారు. దేశ పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థకు ఇంతకంటే చేటు మరోటి ఉండబోదు. ఈ క్రమంలోనే బడ్జెట్ సమావేశాల రెండో భాగాన్ని కుదించాలని ప్రభుత్వం ఇప్పుడు భావిస్తోంది. పద్దులను గిలెటిన్ చేయడం ద్వారా, ఎలాంటి చర్చ లేకుండా ద్రవ్య బిల్లును ఆమోదించడం ద్వారా సమావేశాలను కుదించడానికి ప్రయత్నిస్తోంది. అదానీ-హిండెన్‌బర్గ్ అంశంపై ఎలాంటి చర్చ జరగకుండా నివారిస్తూ, సభా కార్యకలాపా లకు అంతరాయం కలిగించడానికి ఇదంతా ఒక ఎత్తుగడగా చేస్తున్న పనేనని అర్థమైపోతోంది. మొత్తంగా ఈ రకంగా ప్రభుత్వం తన పట్టును నెగ్గించుకుంది. ప్రజలు ఇలా మరోమారు మోసపోయారు. కోట్లమంది ఎన్నో సమస్యలను చర్చించాలని కోరుకున్నా అది జరగడం లేదు. ప్రజలకు జవాబుదారీ అన్నది లేకుండా పోతున్నా...పట్టింపులేని నాయకుల తీరుపై ప్రజలే ఆలోచించుకోవాలి.

# మాతా శిశు మరణాలు తగ్గుముఖం

దేశంలోనే మూడో స్థానంలో ఉన్నాం● ఎర్రమంజిల్లో నిర్మించే 200 పడకల సంరక్షణ కేంద్రం● శంకుస్థాపనలో మంత్రి హరీష్ రావు వెల్లడి



**హైదరాబాద్,మార్చి28(సమసమాజం):** రాష్ట్రంలో మాతా శిశు మరణాలు తగ్గుముఖం పట్టి దేశంలోనే మూడో స్థానంలో ఉన్నామని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు. పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించేందుకు ప్రభుత్వ కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ రంగంలో కానీ, ప్రయివేటు రంగంలో కానీ 100 పడకల డయాలసిస్ యూనిట్ ఎక్కడా లేదు. నిమ్స్‌లో కేవలం 34 డయాలసిస్ బెడ్లు మాత్రమే ఉన్నాయి.. వాటిని 100కు పెంచుకుంటున్నాం. దీంతో దాదాపు 1500 మంది రోగులు డయాలసిస్ సేవలు పొందుతారని మంత్రి తెలిపారు. నిమ్స్‌కు అనుబంధంగా.. ఎర్రమంజిల్లో నిర్మించే 200 పడకల మాతా, శిశు సంరక్షణ కేంద్రం నిర్మాణానికి మంత్రి హరీశ్‌రావు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఎంసీహెచ్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులను మొదటిసారిగా రాష్ట్రంలో తొలిసారిగా హైదరాబాద్‌లో ఏర్పాటు చేసుకుంటున్నామని తెలిపారు. గతంలో రాష్ట్రంలో మూడు ఎంసీహెచ్ ఆస్పత్రులు మాత్రమే ఉండేవని, ఆ సంఖ్యను 27కు పెంచుకున్నట్లు వెల్లడించారు. తద్వారా గొప్ప ఫలితాలు వచ్చాయి. ఎంసీహెచ్ ఆస్పత్రుల నిర్మాణానికి రూ. 499 కోట్లను ఖర్చు చేసినట్లు తెలిపారు. ఎంసీహెచ్ ఆస్పత్రులను 27కు పెంచడంతో మాతా శిశు మరణాలు తగ్గాయన్నారు. తెలంగాణ ఏర్పడక ముందు మాతా మరణాలు ప్రతి లక్షకు 92 మరణాలు ఉండే.. దాన్ని 43కు తగ్గించగలిగామని అన్నారు. ప్రతి లక్షకు శిశు మరణాలు 36 ఉంటే 21కి తగ్గించుకున్నాం అని తెలిపారు. మాతాశిశు మరణాలు తగ్గుముఖం పట్టి దేశంలో మూడో స్థానంలో ఉన్నాం. మొదటి స్థానానికి వెళ్లాల్సిన అవసరం ఉంది. అందుకు సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల అవసరం ఉందని హరీశ్‌రావు స్పష్టం చేశారు. గాంధీలో 200 పడకల సూపర్ స్పెషాలిటీ, నిమ్స్‌లో 200 పడకలు, అల్వాల్‌లో కూడా 200 పడకల సూపర్ స్పెషాలిటీ ఎంసీహెచ్ ఆస్పత్రులను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. నిమ్స్‌కు అనుబంధంగా నిర్మిస్తున్న ఎంసీహెచ్ ఆస్పత్రిని రూ. 55 కోట్లతో 4 అంతస్తుల్లో 200 పడకలతో నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. వీరందరికి ఆరోగ్యశ్రీ కింద వైద్యం అందిస్తున్నాం. డయాలసిస్ రోగులను కాపాడుకునేందుకు కిడ్నీ ట్రాన్స్‌ఎ÷-లాంట్ చేస్తున్నాం. ఆసరా పెన్షన్లు, ఉచిత బస్ పాస్‌లను కూడా అందిస్తున్నాం. ఇవాళ నిమ్స్‌లో రూ. 9 కోట్లతో కొత్త ఎంఆర్‌ఐ మెషీన్‌ను ప్రారంభిస్తున్నాం. 34 మంది కొత్త అసిస్టెంట్ ప్రొఫెసర్లకు ఇవాళ ఉద్యోగ నియామక పత్రాలు అందిస్తున్నాం. రోగుల సంఖ్యకు అనుగుణంగా వైద్యులను పెంచుతున్నామని మంత్రి హరీశ్‌రావు తెలిపారు

# మహిళా రిజర్వేషన్ల బిల్లు

## లోక్‌సభలో బిఆర్‌ఎస్ వాయిదా తీర్మానం





**న్యూఢిల్లీ,మార్చి28(సమసమాజం):** మహిళా రిజర్వేషన్ల బిల్లు కోసం బీఆర్‌ఎస్ పార్టీ పోరాటం ఉధృతం చేసింది. ఈ బిల్లుపై చర్చను కోరుతూ లోక్‌సభలో వాయిదా తీర్మానం ప్రవేశపెట్టింది. అఖిలపక్ష సమావేశం నిర్వహించి మహిళా రిజర్వేషన్ బిల్లుపై చర్చించాలని ఎంపీలు నామా నాగేశ్వరరావు, మాలోతు కవిత ఈ తీర్మానాలు ప్రవేశపెట్టారు. మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం దేశంలోని యూనివరసిటీలు, కాలేజీల్లో రౌండ్‌టేబుల్ సమావేశాలు, చర్చలు నిర్వహించేందుకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ క్రమంలోనే మహిళా బిల్లుకు మద్దతు కోసం దేశంలోని ప్రముఖ విద్యావేత్తలు, ప్రొఫెసర్లు, ఆలోచనపరులు, మేధావులకు ఎమ్మెల్సీ కవిత పోస్టు కార్డులు పంపించారు.

# కెసిఆర్ సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష

## అభివృద్ధికి నమూనా తెలంగాణ

## బిజెపి విమర్శలను తిప్పికొట్టాల్సిందే: వేముల



**నిజామాబాద్,మార్చి28(సమసమాజం):** సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి పనులతో ప్రజలు బీఆర్‌ఎస్ పార్టీకి పట్టం కడతారని, మరోమారు తెలంగాణలో ఎగిరేది గులాబీ జెండానేనని మంత్రి వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. తెలంగాణతో పాటు, దేశంలోనూ బిజెపికి ప్రజలు వాతలు పెటట్డం ఖాయమని అన్నారు. తెలంగాణ అభివృద్ధి ముందు మోడీ నిలవలేరని అన్నారు. తెలంగాణలో అమలవుతున్న ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని, బిజెపి నాటకాలను కూడా ఎండగట్టాలని మంత్రి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బీఆర్‌ఎస్ హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని, ఎగిరేది గులాబీ జెండేనని చెప్పారు. సీఎం కేసీఆర్ వ్యవసాయానికి ఉచిత విద్యుత్ సరఫరా చేయడంతో తెలంగాణ రైస్ బౌల్‌గా మారిందన్నారు. నీటి సరఫరాతో ధాన్యాగారంగా మారిందన్నారు. వడ్లను కొనే దమ్ముకూడా బిజెపి ప్రభుత్వానికి లేదని మండిపడ్డారు. కుంటిసాకులు చెప్పడం, విమర్శలు చేయడం తప్ప బిజెపితో ఏమీ కాదన్నారు. ఇకపోతే విద్యుత్, నీటి సరఫరా పెరగడంతో యాసంగి, వానకాలం సీజన్లలో రైతులు పుష్కలంగా పంటలు పండించి అన్నదాతలుగా మారారని అన్నారు.కల్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతుబంధు, రైతుబీమా, పింఛన్లలాంటి అనేక సంక్షేమ పథకాలు పొందిన ప్రజలు బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తారని చెప్పారు. మహిళలు ఆరోగ్యంగా ఉండేందుకు ఆరోగ్య మహిళా పథకం, కంటి వెలుగు శిబిరాల ద్వారా నిరుపేద ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి కండ్లద్దాలు అందజేస్తున్నామని వివరించారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు చేస్తున్న అబద్ధపు ప్రచారాలను బీఆర్‌ఎస్ కార్యకర్తలు తిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు. కర్ణాటక, మహారాష్ట్ర సరిహద్దు గ్రామాల ప్రజలు తమ గ్రామాలను తెలంగాణలో కలపమని కోరుతున్నారని, సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులవుతున్నారని గుర్తుచేశారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కెసిఆర్ కృషి చేస్తున్నారని అన్నారు. బీఆర్‌ఎస్ పార్టీకి కార్యకర్తలే పెద్ద బలగం అన్నారు. రైతుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అనేక పథకాలు ప్రవేశపెట్టారు. దీంతో వ్యవసాయం పండుగలా మారి రైతులంతా లక్షాధికారులవుతున్నారు. ఆత్మీయ సమ్మేళనం నిర్వహణతో కార్యకర్తల్లో ధైర్యం పెరిగింది. రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్ విజయం సాధిస్తుంది. బీఆర్‌ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. అన్నివర్గాల సంక్షేమం కోసం కృషిచేస్తున్న బీఆర్‌ఎస్ గెలుపుకోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి. అభివృద్ధి పనులు చేస్తూ నిరంతరం ప్రజల్లో ఉంటున్న నేతలనే మళ్లీ గెలిపించేందుకు అహర్నిశలు కృషి చేయాలన్నారు.

# ఒకే కాన్పులో నలుగురు పిల్లలు

## తల్లీబిడ్డలు క్షేమంగా ఉన్నారన్న వైద్యులు



**రాజన్న సిరిసిల్ల, మార్చి28(సమసమాజం):** ఒక్క కాన్పులో ఓ మహిళకు నలుగురు పిల్లలు పుట్టారు. తల్లీబిడ్డలు క్షేమంగాఉన్నారని వైద్యులు చెప్పారు. ఈ ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లాలో చోటుచేసుకుంది. ముస్తాబాద్ లోని పీపుల్స్ హాస్పిటల్ లో ఓ మహిళకు అరుదైన శస్త్ర చికిత్స జరిగింది. గంబీరావుపేట మండలం సముద్రలింగాపూర్ కు చెందిన గొట్టుముక్కల లావణ్య అనే మహిళకు రెండో కాన్పులో నలుగురు పిల్లలు జన్మించారు. ప్రస్తుతం తల్లి, పిల్లల ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు ప్రకటించారు. ఈ మహిళకు మొదటగా బాబు, తర్వాత పాప, బాబు, బాబు మొత్తం నలుగురు పిల్లలు పుట్టారని డాక్టర్లు తెలిపారు. మొదటి కాన్పులో ఒక బాబు జన్మించిన తొమ్మిది సంవత్సరాల తర్వాత మళ్లీ ఇప్పుడు రెండో కాన్పులో నలుగురు బిడ్డలు పుట్టడంతో కుటుంబ సభ్యులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. పిల్లలంతా ఆరోగ్యంగానే ఉన్నారని డాక్టర్లు స్పష్టం చేశారు. అనంతరం తదుపరి చికిత్స కోసం కుటుంబసభ్యులు సిద్దిపేట హాస్పిటల్ కు తరలించారు.

# సిద్దిపేటలో గన్ మిస్ ఫైర్

## కానిస్టేబుల్ రాజశేఖర్‌కు తీవ్ర గాయాలు



**సిద్దిపేట,మార్చి28(సమసమాజం):** సిద్దిపేటలో గన్ మిస్ ఫైర్ కావడంతో కానిస్టేబుల్‌కు తీవ్ర గాయాలయ్యాయి. పట్టణంలోని ఏఆర్ హెడ్ క్వార్టర్స్ లో తుపాకులు క్లీన్ చేస్తుండగా ఈ ఘటన జరిగింది. దీంతో కానిస్టేబుల్ రాజశేఖర్ కుడి కన్నుకు గాయాలయ్యాయి. వెంటనే అతడిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. రాజశేఖర్ 2013 బ్యాచ్ కి చెందిన వాడు. రాజశేఖర్ ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని డాక్టర్లు చెప్పారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## స్కూల్‌కు డుమ్మాకొట్టి ఈతకు వాగులో పడి ఇద్దరు విద్యార్థుల దుర్మరణం

**జయశంకర్ భూపాలపల్లి, మార్చి 28 (సమసమాజం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లిలో విషాదం నెలకొంది. ఈతకు వెళ్లి ఇద్దరు విద్యార్థులు దుర్మరణం చెందారు. స్కూల్‌కు ఆలస్యం కావడంతో డుమ్మా కొట్టి గ్రామ శివారులో ఉన్న వాగులో ఈతకు వెళ్లారు. ఈ గటనలో ఇద్దరు విద్యార్థులు దుర్మరణం చెందారు. మొగుళ్లపల్లికి చెందిన బండారి అఖిల్, రంగాపురం గ్రామానికి చెందిన ఉస్కుల హర్షవర్ధన్ ఇద్దరూ మోడల్ స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్నారు. ఎప్పటిలాగే సోమవారం ఉదయం వీరిద్దరూ స్కూల్‌కు బయల్దేరారు. వీరితో పాటు మరో ఐదుగురు కూడా పాఠశాలకు బయల్దేరి వెళ్లారు. కానీ పాఠశాలకు ఆలస్యం కావడంతో డుమ్మా కొట్టాలని అనుకున్నారు. దీంతో కొరికిశాల శివారులోకి వెళ్లి కాసేపు గడిపారు. పెద్దవాగు శివారులోని కల్లు మండువాలో సేదతీరినట్లు అక్కడి గీత కార్మికులు తెలిపారు. స్కూల్ విడిచిపెట్టే టైమ్ కావడంతో ఐదుగురు స్నేహితులు ఇంటికి వెళ్లిపోయారు. కానీ అఖిల్, హర్షవర్ధన్ మాత్రం సాయంత్రం అయినా ఇంటికి చేరలేదు. దీంతో ఆందోళన చెందిన వాళ్ల తల్లిదండ్రులు స్నేహితులను ఆరా తీశారు. చుట్టుపక్కల అంతా వెతగ్గా.. కొరికిశాల శివారులోని వాగులో అఖిల్, హర్షవర్ధన్ బ్యాగులు కనిపించాయి. దీంతో వాళ్లిద్దరూ ఈత కోసం వాగులో దిగి ఉంటారని అనుమానించి సోమవారం రాత్రే గాలింపు చర్యలు మొదలుపెట్టగా వాళ్ల మృతదేహాలు లభ్యమయ్యాయి.

# టీఎస్ పీఎస్సీ పేపర్ల లీకేజీ కేసు

## మినిస్టర్ క్వార్టర్స్ ముట్టడించిన ఎబివిపి



**హైదరాబాద్,మార్చి28(సమసమాజం):** టీఎస్ పీఎస్సీ పేపర్ల లీకేజీలపై విద్యార్థి సంఘాలు భగ్గుమన్నాయి.. మంగళవారం హైదరాబాద్ లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌ను విద్యార్థులు ముట్టించారు. ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసనలకు దిగారు. పేపర్ల లీకేజీకి బాధ్యత వహిస్తూ.. మంత్రి కేటీఆర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.. క్వార్టర్స్ లోకి వెళ్లేందుకు ప్రయత్నించిన విద్యార్థులను అడ్డుకునన్న పోలీసులు బలవంతంగా లాక్కెళ్లారు. 30 లక్షల మంది విద్యార్థుల జీవితాలను నాశనం చేశారని.. వారి కుటుంబాలను ఆర్థికంగా దెబ్బతీశారంటూ మండిపడ్డారు. పేపర్ లీక్ ఘటనలపై ప్రభుత్వం తీరు సరిగా లేదని.. మంత్రి కేటీఆర్ బాధ్యతగా రాజీనామా చేసి.. విద్యార్థులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. పరీక్ష రాసిన ప్రతి విద్యార్థికి లక్ష రూపాయల నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు ఏబీవీపీ నేతలు. విద్యార్థి సంఘాల ఆందోళనతో మినిస్టర్స్ క్వార్టర్స్ దగ్గర ఉద్రిక్తత ఏర్పడింది. ట్రాఫిక్ జాం అయ్యింది. స్టూడెంట్స్‌ను పోలీసులు అక్కడి నుంచి బలవంతంగా తరలించారు. ఏబీవీపీ కార్యకర్తలను అరెస్టు చేసిన పోలీసులు గోషామహల్ పోలీస్ స్టేడియంకు తరలించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటున్న పోలీసులు బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. టీఎస్పీఎస్సీ లీకేజీ వ్యవహారంలో ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఏబీవీపీ నేతలు ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. లీకేజీపై నైతిక బాధ్యత వహిస్తూ సీఎం కేసీఆర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కేసును సీబీఐకి అప్పగించి.. సిట్టింగ్ జడ్జీతో విచారణ చేయించాలని డిమాండ్ చేశారు ఏబీవీపీ నేతలు. ప్రస్తుతం మినిస్టర్స్ క్వార్టర్స్ దగ్గర పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ప్రభుత్వ భూముల్లో విల్లాలు, అపార్ట్‌మెంట్లు

## ఆంధ్రా బిఆర్‌ఎస్ నేతకు లబ్ది చేకూర్చే యత్నం

## హాఫీజ్ పేట భూములపై రఘునందన్ ఆరోపణ



**హైదరాబాద్,మార్చి28(సమసమాజం):** నగరంలో అనేక ప్రభుత్వ భూముల్లో అక్రమంగా వెంచర్లు వెలుస్తున్నాయని బిజెపి ఆరోపించింది. నగరం నడిబొడ్డున హాఫీజ్ పేట సర్వే నెంబర్ 77, 78, 79, 80 భూముల్లో.. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం జరుగుతున్న విలాసవంతమైన విల్లాల వెనక వందల కోట్ల రూపాయల అక్రమ లావాదేవీలు జరిగినట్లు బీజేపీ ఎమ్మెల్యే రఘునందనరావు ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం ఆయన.. బీజేపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ భూముల అని హైకోర్టు ఇచ్చిన తీర్పునకు విరుద్ధంగా.. మున్సిపాలిటీ, జీహెచ్‌ఎంసీ ఎలా అనుమతులు ఇస్తుందని ప్రశ్నించారు. దీని వెనక మంత్రి కేటీఆర్ ఉన్నారని.. మున్సిపల్, పట్టణాభివృద్ధిశాఖ మంత్రిగా బాధ్యత వహించాలన్నారు. ఎనిమిది ఎకరాల్లో అపార్ట్ మెంట్స్ నిర్మాణం శరవేగంగా సాగుతుందని.. ఏపీ బీఆర్‌ఎస్ శాఖ నేతకు లబ్ది చేకూర్చుతున్నారని ఆరోపించారు. 500 కోట్ల రూపాయలను ఓ సంస్థకు లాభం చేకూర్చే విధంగా ఎలాంటి నిర్ణయం తీసుకుంటారని ప్రశ్నించారు.. మంత్రి కేటీఆర్ పరిధిలోని శాఖ కింద వచ్చే ఈ వ్యవహారంపై ఆయన ఏం సమాధానం చెబుతారని రఘునందన్ రావు ప్రశ్నించారు. సర్వే నెంబర్ 77 హాఫీజ్ పేట 2013, జూలై 15న ఇచ్చిన సింగిల్ బెంచ్ తీర్పు తప్పని ఇద్దరు జడ్జీల బెంచ్ సస్పెండ్ చేసినట్లు ఆధారాలను చూపించారు. అది ప్రభుత్వ భూమే అని వివరించారు. అలాంటి భూములను ప్రభుత్వం ఎలా రిజిస్ట్రేషన్ చేస్తుందని ప్రశ్నించారు.. ప్రభుత్వ భూమి నాది అని ఓ వ్యక్తి అప్లికేషన్ పెట్టుకుంటే.. ఐదు రోజుల్లోనే ఫైల్ మూవ్ అయ్యిందని వెల్లడించారు. కోర్టు సస్పెండ్ చేసిన డిక్రీలోని ఎనిమిది ఎకరాల్లో అపార్ట్ మెంట్ నిర్మాణానికి జీహెచ్ ఎంసీ ఎలా అనుమతి ఇస్తుందని నిలదీశారు. ఈ భూ కుంభకోణంపై ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటామని హెచ్చరించారు. మంత్రి కేటీఆర్ శాఖ పరిధిలో జరిగిన కుంభకోణంపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో చెప్పాలని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందనరావు డిమాండ్ చేశారు ..

# పేపర్ లీకేజ్‌లో సమగ్ర దర్యాప్తు జరగాలి

దోషులను కాపాడే ప్రయత్నంలో పరభుత్వ పెద్దలు

మంత్రి కెటిఆర్ కనుసన్నల్లో సిట్ విచారణ

పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి ఆరోపణ



**హైదరాబాద్,మార్చి28(సమసమాజం):** ప్రశ్నపత్రాల లీకేజీ కేసును సీబీఐ, ఈడీ, ఏసీబీతో కలిసి సిట్ విచారణ చేయించాలని పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. కేసును నీరుగార్చే యత్నం జరుగుతోందని పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేపర్ లీకేజీ కేసు విషయంలో రేవంత్ రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యవహారంలో ఉన్న కొంతమందిని కాపాడేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. సిట్ మాకు నోటీసులు ఇస్తోంది.. కేటీఆర్ కు విచారణ చేసిన రహస్య సమాచారాన్ని ఇస్తున్నారు. సిట్ విచారణ కేటీఆర్ కనుసైగల్లోనే జరుగుతోంది. పేపర్ లీకేజీల్లో జరిగిన లావాదేవీలను, ప్రమేయం ఉన్న వ్యక్తులను కాపాడేం దుకు కేటీఆర్ తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారు. నేరాన్ని చిన్నది చేసే ప్రయత్నం చేస్తున్నారు. మొత్తం ఆరోపణలు కేటీఆర్ పైనే చేస్తున్నాం. కేటీఆర్ కు సమాచారాన్ని ఎవరు ఇస్తున్నారో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ ఇష్యూపై ఫిర్యాదు చేసేందుకు గత రెండు, మూడు రోజులు సీబీఐ, ఈడీ డైరెక్టర్ల అపాయింట్ మెంట్ అడిగినా.. తమకు ఇవ్వడం లేదన్నారు. తమకు వెంటనే అపాయింట్ మెంట్ ఇవ్వాలని మీడియా ద్వారా కోరారు. తెలంగాణ రాష్ట్రంలో జరిగిన పేపర్ లీకేజీ కుంభకోణం, ఆర్థిక లావాదేవీల వ్యవహారం ఇతర దేశాల్లోనూ మూలాలు ఉన్నాయని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఈ కేసు నుంచి మంత్రి కేటీఆర్ తప్పించుకోవడానికి.. ఎదురుదాడి చేస్తూ.. విచారణ అధికారులపై ప్రత్యక్షంగా, పరోక్షంగా ఒత్తిడి తీసుకువస్తున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. పేపర్ లీకేజీ విషయాన్ని తామే పసిగట్టామని కేటీఆర్ చెప్పడం అబద్ధం అన్నారు. డబ్బు పంపకాల్లో వచ్చిన తేడాల వల్లే.. నిందితుల ద్వారా ప్రశ్నపత్రాల లీకేజీ బయటపడిందన్నారు. దీన్ని కప్పిపుచ్చడానికి అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. విద్యార్థుల ఒత్తిడికి తలొగ్గి.. రాష్ట్ర ప్రభుత్వం సిట్ విచారణకు ఆదేశించిందన్నారు. తెలంగాణలో ఏదైనా సంచలన సంఘటనలు జరిగినప్పుడు.. అందులో ప్రభుత్వ పెద్దల పాత్ర కనిపించినప్పుడు... వారిని కాపాడేందుకు, సమస్యను పక్కదారి పట్టించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిసారి సిట్ ను నియమిస్తోందని చెప్పారు. ఇప్పటివరకూ వివిధ కేసుల్లో సిట్ ఒక్క నివేదికను కూడా ఇవ్వలేదని, నిందితులపైనా చర్యలు తీసుకోలేదని చెప్పారు. ప్రశ్నపత్రాల కుంభకోణంలో ఉన్న పాత్రధారులను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నం చేస్తోందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ÷ూఖాఅ పేపర్ లీకేజీకి, తనకు ఉన్న సంబంధం గురించి కేటీఆర్ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. నిబంధనలను ఉల్లంఘించి.. అర్హత లేని వాళ్లను ÷ూఖాఅ కమిషన్ సభ్యులుగా నియమించారని ఆరోపించారు. ÷ూఖాఅ చైర్మన్, ఏడు మంది సభ్యుల నియామకంతోనే అవకతవకలకు పునాది వేశారని చెప్పారు. గత ఏడాది అక్టోబర్ 16వ తేదీన గ్రూపు 1 పరీక్షలను నిర్వహించారు. లాలాగూడాలోని ఒక పరీక్షా కేంద్రంలో ఉదయం 10 గంటల 30 నిమిషాల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ గ్రూపు 1ఎగ్జామ్ నిర్వహించాల్సి ఉంటే... ఒంటి గంట నుంచి 3 గంటల 30 నిమిషాల వరకూ పరీక్ష నిర్వహించారు. కావాల్సిన వ్యక్తులను ప్రత్యేకంగా కూర్చోబెట్టి.. పరీక్షలను రాయించారు. ఇతర కేంద్రాల్లోనూ కొంతమంది అభ్యర్థులకు అదనంగా సమయం కేటాయించి.. ఇతర వ్యక్తులతో పరీక్షలు రాయించారు. ఈ వివరాలను కప్పిపుచ్చారు. దీనిపై మరునాడు కొన్ని పత్రికల్లో కథనాలు వస్తే.. సంబంధిత అధికారులు వివరణ ఇచ్చి తప్పించుకునే ప్రయత్నం చేశారు. ఈ విషయాను కూడా రాష్ట్ర ప్రభుత్వం కప్పిపుచ్చిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. లీకేజీ విషయం కేవలం ఇద్దరు వ్యక్తులకు (ప్రవీణ్, రాజశేఖర్ ) సంబంధించినదని మంత్రి కేటీఆర్ ఎలా మాట్లాడారని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. సిట్ నియమించిన తర్వాత ఈ విషయాన్ని కేటీఆర్ ఎలా చెప్పారన్నారు. కస్టడీలోకి తీసుకోకముందే ఇద్దరు వ్యక్తులకే సంబంధం ఉందని కేటీఆర్ ఎలా చెప్తారని మరోసారి ప్రశ్నించారు. ఈ ఇష్యూలో కేటీఆర్ పీఏ తిరుపతి చిన్న పావు మాత్రమే అని అన్నారు. లీకేజీ వ్యవహారంతో కేటీఆర్ కు సంబంధం లేనప్పుడు.. సిట్ విచారణ జరుగుతున్న సమయంలో.. నివేదిక ఇంకా పూర్తి కాకముందే.. మంత్రి కేటీఆర్ కు పూర్తి సమాచారం ఎక్కడి నుంచి వచ్చిందని ప్రశ్నించారు. కేటీఆర్ వద్ద నిర్దిష్టమైన సమాచారం ఉందని, ఆయనకు కూడా సిట్ అధికారులు నోటీసులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేటీఆర్ కు నోటీసులు ఇవ్వకుండా... తమపై క్రిమినల్ కేసులు పెడుతామంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

# ఇల్లుతో ఎంతో అనుబంధం ఉంది

(మొదటి పేజీ తరువాయి) ఖాళీ చేయాలంటూ లోక్ సభ హౌసింగ్ ప్యానెల్ మార్చి 28న నోటీసులు జారీ చేసింది. ఏప్రిల్ 23లోగా తుగ్లక్ లేన్ బంగ్లాను ఖాళీ చేయాలని ఆదేశించింది. రాహుల్ గాంధీ 2004లో ఉత్తరప్రదేశ్‌లోని అమేథీ నుంచి మొదటి సారి లోక్‌సభ ఎన్నికల్లో గెలిచినప్పుడు ఆయనకు ఢిల్లీలో తుగ్లక్ రోడులో ఇల్లును కేటాయించారు. అదే ఇంట్లో రాహుల్ ఇప్పటివరకు కొనసాగుతున్నారు.

# తీన్మార్ మల్లన్నకు కోర్టులో చుక్కెదురు

(మొదటి పేజీ తరువాయి) 363 ,342, 395, 332, 307 రెడ్ విత్ 34 ఐపీసీ సెక్షన్ 7 (1) కింద కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. హయత్‌నగర్ మునుగానూర్ ద్వారక నగర్‌లోని మేజిస్ట్రేట్ ఇంటి వద్ద తీన్మార్ మల్లన్న మరికొందరిని పోలీసులు హాజరుపరిచారు. విచారణ జరిపిన జడ్జ్.. మల్లన్నకు 14రోజుల రిమాండ్ విధించారు. దీంతో మల్లన్నతో పాటు మరో నలుగురిని పోలీసులు చర్లపల్లి జైలు కు తరలించారు. కాగా.. బెయిల్ కోసం మల్లన్న కోర్టు మెలటెక్కారు. కానీ ఆయనకు అక్కడ కూడా చుక్కెదురైంది.

# పోలీసు ఉద్యోగాలకు నియామక పక్రియ

(మొదటి పేజీ తరువాయి) అర్ధరాత్రి వరకు సంబంధిత వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. హాల్ టికెట్ డౌన్‌లోడ్ చేసుకున్న తర్వాత ప్రతి అభ్యర్థి తమ పోటోను హాల్‌టికెట్‌పై అతికించాలని సూచించారు. కేవలం గమ్ మాత్రమే ఉపయోగించాలని స్పష్టం చేశారు. హాల్ టికెట్‌పై అభ్యర్థి ఒరిజినల్ పోటో లేనిచో పరీక్షకు అనుమతించబోమని చెప్పారు. ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రంలోకి అనుమతి ఉండదని స్పష్టం చేశారు. మొబైల్స్, టా÷–లబెట్స్, పెన్ డ్రైవ్స్, బ్లూటూత్ డివైజెస్, గడియారాలు, వాచ్ క్యాలికులేటర్స్, పర్సులు, వాలెట్‌లు తీసుకురావొద్దని సూచించారు. కేవలం బ్లాక్ లేదా బ్లూ బాల్ పాయింట్ పెన్ మాత్రమే వెంట తెచ్చుకోవాలని స్పష్టం చేశారు.

## ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష వాయిదా

**విజయవాడ, మార్చి 28 (సమసమాజం):** ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష వాయిదా పడింది. ఏప్రిల్ 23 నుంచి 29 వరకు జరగాల్సిన ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్‌ను జూన్ మొదటి వారానికి వాయిదా వేసింది. జూన్ 3 నుంచి 9 వరకు ఈ పరీక్షలు జరుగుతాయని తెలిపింది. 2022 సివిల్స్ ఫేజ్– 3 ఇంటర్వ్యూలు ఏప్రిల్ 24 నుంచి మే 18 వరకు ప్రకటించడంతో గ్రూప్ వన్ మెయిన్స్ వాయిదా వేయాల్సి వచ్చింది. ఈ ఇంటర్వ్యూల షెడ్యూల్‌ను యూపీఎస్సీ సోమవారమే విడుదల చేసింది. యూపీఎస్సీ సివిల్స్ ఇంటర్వ్యూలకి ఏపీ నుంచి దాదాపు 25 మంది గ్రూప్ వన్ అభ్యర్థులు హాజరవుతున్నారు. దీంతో ఈ ఇంటర్వ్యూల కారణంగా గ్రూప్-1 మెయిన్స్‌ని జూన్‌లో నిర్వహించాలని ఏపీపీఎస్సీ నిర్ణయించింది. సివిల్స్ ఇంటర్వ్యూలకి ఎంపికైన అభ్యర్థుల భవిష్యత్ ని దృష్టిలో ఉంచుకునే మెయిన్స్ వాయిదా వేసినట్లు ఏపీపీఎస్సీ మెంబర్ సలాంబాబు తెలియజేశారు.

# షర్మిల నివాసం లోటస్ పాండ్ వద్ద ఉద్రిక్తత

ఉస్మానియాకు వెళ్లకుండా అడ్డుకున్న పోలీసులు

ప్రభుత్వ తీరుపై మండిపడ్డ షర్మిల



**హైదరాబాద్,మార్చి28(సమసమాజం):** ఉస్మానియాలో రోగులను పరామర్శిం చేందుకు వెళుతున్న షర్మిలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో షర్మిల నివాసం లోటస్ పాండ్ వద్ద మరోసారి ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. ఉస్మానియా ఆసుపత్రికని బయలుదేరిన వైఎస్ఆర్టీపీ చీఫ్ షర్మిలను పోలీసులు గేటు దగ్గరే అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులకు, షర్మిలకు మధ్య వాగ్వాదం జరిగింది. కనీసం తనను ఒక్కదాన్నైనా వెళ్ళనివ్వండని షర్మిల, పోలీసులను కోరారు. పోలీసుల వాహనంలో తీసుకెళ్లినా పర్వాలేదని వేడుకున్నారు. తాను కేవలం ఉస్మానియాలో ఉన్న రోగులను మాత్రమే పరమర్శిస్తానని షర్మిల స్పష్టం చేశారు. వెళ్ళనివ్వద్దని పై అధికారుల నుంచి ఆదేశాలు ఉన్నాయని పోలీసులు వివరించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆమె.. ఉస్మానియా ఆసుపత్రిలో రేకుల షెడ్డులో వైద్యం చేస్తున్నారని ఆరోపించారు. రూ. 200కోట్లు పెట్టి ఉస్మానియా హెల్త్ టవర్స్ కడతామని సీఎం కేసీఆర్ గాలి మాటలు చెప్పారని విమర్శించారు. తనను హౌజ్ అరెస్టు చేయడంపైనా ఆమె నిప్పులు చెరిగారు. మీకు ఏం అధికారం ఉందని హౌజ్ అరెస్టు చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ నియంత అని మరో సారి నిరూపణ అయ్యిందని, వైఎస్సార్ బిడ్డకు కేసీఆర్ భయపడుతున్నాడని సెటైరికల్ కామెంట్స్ చేశారు. అందుకే తనను ఆపుతున్నారని, ఇచ్చిన ఒక్క వాగ్దానాన్నీ నిలబెట్టుకోలేదన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకే జనతా రైడ్ కి పిలుపు నిచ్చామన్న షర్మిల.. ప్రజల సమస్యల మీద పోరాటం చేయాలని అనుకున్నామని తెలిపారు. అందులో భాగంగానే ఇయ్యాళ ఉస్మానియా ఆసుపత్రికి వెళ్ళాలని అనుకున్నామని చెప్పారు. తాను ఒక్క దాన్ని మాత్రమే వస్తానని, దమ్ముంటే అనుమతి ఇవ్వండి అంటూ సవాల్ విసిరారు. రాష్ట్రంలో ప్రతిపక్షాన్ని బ్రతకనివ్వడం లేదన్న ఆమె.. ప్రజల పక్షాన నిలబడితే హౌజ్ అరెస్టులు చేస్తున్నారని ఆరోపించారు. ప్రజల పక్షాన నిలబడటం తప్పా..? అని షర్మిల ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ ఒక డిక్టేటర్ అంటూ ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు. తన ఇంటి బయట భారీగా పోలీసులు ఎందుకు మోహరించారని ఈ సందర్భంగా వైఎస్ షర్మిల ట్వీట్ చేశారు. తనను ఏం చేస్తారో చెప్పండి సీఎం కేసీఆర్ గారు.. అంటూ రాసుకొచ్చారు. ఇది మీ భయాన్ని స్పష్టంగా తెలియజేస్తుందన్న ఆమె.. 'సీఎం కేసీఆర్.. మీరు నన్ను ఆపలేరు, నా గొంతుకను మూయలేరు, నేను ప్రజల గొంతును' అంటూ స్టాం÷–రగ్ కామెంట్స్ చేశారు.

# పేపర్ లీకేజీలో కెసిఆర్ కుటుంబం పాత్ర

(మొదటి పేజీ తరువాయి) పట్టించడానికి ప్రయత్నిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇన్నాళ్లు డేటాపై కేటీఆర్ ఎందుకు మౌనంగా ఉన్నారని, లీకేజీ బయటపడ్డ సమయంలోనే వివరాలను ఎందుకు వెల్లడించలేదని ప్రశ్నించారు. మార్చి 13న పేపర్ లీకేజీ బయటపడిన సమయంలో చైర్మన్ జనార్ధన్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టారని, ఇక అప్పటి నుంచి మీడియా ముందుకు ఆయన ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. చైర్మన్, సభ్యులు చెప్పాల్సిన విషయాలను మంత్రి కేటీఆర్ ఎందుకు చెబుతున్నారని అనుమానం వ్యక్తం చేశారు. మంత్రి కేటీఆర్ కు డేటా ఎవరు ఇచ్చారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. కమిషన్ చైర్మన్ జనార్ధన్ రెడ్డి ఇచ్చారా..? లేదా కమిషన్ సభ్యులు కేటీఆర్ కు డేటా ఇచ్చారా..? అని అనుమానం వ్యక్తం చేశారు. కమిషన్‌కు మంత్రి కేటీఆర్ కు ఏం సంబంధం ఉందన్నారు. కేటీఆర్ ఆఫీస్ ÷ూఖాఅ వ్యవహారంలో రిమోట్ గా పని చేస్తోందన్నారు. ప్రతిపక్ష నాయకులకు నోటీసులు ఇస్తూ.. కేటీఆర్ కు మాత్రం డేటా ఇస్తున్నారని చెప్పారు. ఏ హోదా కింద పేపర్ లీకేజీపై డేటాతో కేటీఆర్ మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. కేటీఆర్ కు ఇచ్చిన డేటాను ప్రతిపక్ష నాయకులకు కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీపై చైర్మన్ జనార్ధన్ రెడ్డి, హోంమంత్రి మహమూద్ అలీ ఎందుకు మాట్లాడడం లేదని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో తప్పనిసరిగా ÷ూఖాఅ చైర్మన్, సభ్యుల హస్తం ఉందని ఆరోపించారు. అభ్యర్థుల ఓఎంఆర్ షీట్ తారుమారు చేశారనే అనుమానం రోజురోజుకు మరింత బలపడుతోందన్నారు. కీలకమైన సాక్ష్యాలను చెరిపివేశారనే అనుమానం కూడా కలుగుతోందన్నారు. మార్చి 11 తేదీన పేపర్ లీకేజీ విషయం బయటకు వస్తే.. 17వ తేదీన సిట్ కు కేసును అప్పగించారని, ఈ వ్యవధిలో కంప్యూటర్లలోని కీలకమైన సమాచారాన్ని తొలగించి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు. 80 నుంచి 90 మార్కులు పైగా వచ్చిన వాళ్ల ఓఎంఆర్ షిట్స్ ను ఎందుకు బయటపెట్టడం లేదని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. కేటీఆర్ కు సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారా..? అని ప్రశ్నించారు. ఇప్పటి వరకూ సీజ్ చేసిన కంప్యూటర్లు, నిందితుల సెల్ ఫోన్లను సెంట్రల్ ఫోరెన్సిక్ ల్యాబొరేటరీకీ పంపించారా..? లేక తెలంగాణ సెంట్రల్ ఫోరెన్సిక్ ల్యాబొరేటరీ పంపించారా..? అని అడిగారు. మూడేళ్ల నుంచి కమిషన్ చైర్మన్, సభ్యుల ఫోన్ కాల్ డీటెయిల్స్ తీసుకుని సిట్ అధికారులు విచారించారా..? లేదా అని ప్రశ్నించారు.

# వడగండ్ల రైతులకు తక్షణం సాయం


- రూ.పదివేల సాయం అందించాలని ఆదేశం
- పోడుపట్టాల పంపిణీకి సిద్ధం కండి
- రెండో విడత గొర్రెల పంపిణీని ప్రారంభించండి
- సిఎస్, అధికారులను ఆదేశించన సిఎం కెసిఆర్



**హైదరాబాద్,మార్చి28(సమసమాజం):** అకాలంగా కురిసిన వడగండ్లవానలతో నష్టపోయిన పంటలకు, ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక సాయాన్ని అందించేందుకు చర్యలు చేపట్టాలని సీఎస్ శాంతికుమారితో పాటు సంబంధిత అధికారులను సీఎం కేసీఆర్ ఆదేశించారు. పంటనష్టం, పోడు భూములు, గొర్రెల పంపిణీ, గృహలక్ష్మి పథకం తదితర అంశాలపై మంగళవారం ప్రగతిభవన్‌లో సిఎం కెసిఆర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. వడగండ్ల వానలతో పంటనష్టం జరిగిన నేపథ్యంలో ఇటీవల సీఎం కేసీఆర్ క్షేత్రస్థాయిలో పర్యటించి, రైతులను పరామర్శించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఎకరానికి రూ. 10వేల చొప్పున ఖాతాల్లో జమ చేయనున్నట్లు ప్రకటించారు. ఈ క్రమంలో ప్రభుత్వ నిర్ణయాన్ని అమలు చేయాలని సమీక్షా సమావేశంలో సీఎం అధికారులను ఆదేశించారు. ఆయా జిల్లా కలెక్టర్లు జిల్లా పరిధిలో క్లస్టర్ల వారీగా స్థానిక వ్యవసాయ అధికారులతో సర్వే చేయించి, జరిగిన పంట నష్టం వివరాలను పూర్తి సమాచారాన్ని సేకరించి ప్రభుత్వానికి అందజేయాలని సీఎం కేసీఆర్ ఆదేశించారు. ఈ మేరకు తక్షణ చర్యలు ప్రారంభించాలని సీఎస్ శాంతికుమారికి, వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్ రావును ఆదేశించారు. పంట దెబ్బతిన్న రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా నిధులను జమ చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఇప్పటికే ప్రకటించిన విధంగా.. రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించాలని సీఎం కేసీఆర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ల నేతృత్వంలోనే గొర్రెల కొనుగోలు జరగాలని స్పష్టం చేశారు. ఆ ప్రకారమే గొర్రెల కొనుగోలు పంపిణీ వ్యవహారాలు సాగాలని చెప్పారు. అలాగే సొంత స్థలం ఉన్న అర్హులైన పేదలకు ఇంటి నిర్మాణానికి ప్రకటించిన మేరకు రూ. 3లక్షల ఆర్థిక సాయాన్ని అందించే దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ మేరకు విధివిధానాలను రూపొందించి జారీ చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో పోడు భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా ఇప్పటికే ప్రభుత్వం చర్యలు చేపట్టిన నేపథ్యంలో అర్హులైనవారికి పోడు పట్టాల పంపిణీకి అధికార యంత్రాంగం సంసిద్ధంగా ఉందా అంటూ సీఎస్‌ను ఆరా తీశారు. 4లక్షల ఎకరాలకు సంబంధించి.. 1.55 లక్షల మంది అర్హులకు పోడు పట్టాలు అందించేందుకు.. పాస్‌బుక్కులు పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని సీఎంకు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా పట్టాల పంపిణీ తేదీని త్వరలోనే ప్రకటిస్తామని సీఎం తెలిపారు. ఇదిలావుంటే శ్రీరామ నవమి సందర్భంగా ఈ నెల 30 న భద్రాచలంలో జరుగనున్న సీతారాముల కల్యాణ మహోత్సవాల నిర్వహణకోసం ముఖ్యమంత్రి ప్రత్యేక నిధి నుంచి రూ.కోటి నిధులను సీఎం కేసీఆర్ మంజూరు చేశారు. కరోనా కారణంగా గత రెండు సంవత్సరాలుగా భద్రాచలం దేవస్థానం ఆదాయం కోల్పోయింది. ఈ నేపథ్యంలో దేవదాయ శాఖ అభ్యర్థన మేరకు, కల్యాణ వేడుకల నిర్వహణ కోసం రూ.కోటి ప్రత్యేక నిధులను కేటాయించాలని నిర్ణయించారు. సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని అధికారులను సీఎం కేసీఆర్ ఆదేశించారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో సీఎస్ శాంతికుమారి, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రెవెన్యూ కార్యదర్శి నవీన్ మిట్టల్, వ్యవసాయ కార్యదర్శి రఘునందన్ రావు, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ కార్యదర్శి రాహుల్ బొజ్జా, సీఎం ముఖ్య కార్యదర్శి నర్సింగరావు, సీఎం కార్యదర్శులు రాజశేఖర్ రెడ్డి, భూపాల్‌రెడ్డి పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అత్యంత సుందరంగా హైదరాబాద్ అభివృద్ధి

చెరువుల అభివృద్ధితో సుందరకీరణ



(మొదటి పేజీ తరువాయి) బాగుంటుంది. మన పిల్లల భవిష్యత్ కోసం పెట్టుబడిగా భావించాలి. హైదరాబాద్‌లోని చాలా చెరువుల్లో ప్రైవేటు పట్టాలు ఉన్నాయి. చెరువుల్లో ఉన్న ప్రైవేటు భూముల యజమానులకు మరో చోట భూమి ఇస్తున్నాం. టీడీఆర్ కింద 200 శాతం విలువ కల్పిస్తున్నాం. 2000 సంవత్సరం నుంచి 5 దశల్లో చెరువుల శాటిలైట్ మ్యాప్స్ తీశాం. చెరువుల అభివృద్ధిలో రియల్టర్లను భాగస్వాములను చేస్తున్నాం. పక్కా ప్లాన్ రూపొందించి అమలు చేయాలని కేటీఆర్ సూచించారు. ఇకపోతే ఫీస్ స్పేస్ ఆక్యుపేషన్‌లో దేశంలోనే హైదరాబాద్ నెంబర్ వన్‌గా నిలిచిందని కేటీఆర్ గుర్తు చేశారు. ఎంతో కృషి చేస్తే తప్ప ఇంత అభివృద్ధి జరగదు. ప్రపంచానికే వ్యాక్సిన్ క్యాపిటల్‌గా హైదరాబాద్ మారింది. ఫార్మా సిటీ ప్రారంభమైతే ప్రపంచ ఫార్మా నగరంగా మారుతుంది. శాంతిభద్రతలు, పరిపాలన బాగుండటం వల్లే భారీగా పెట్టుబడులు వచ్చాయి. 2030 కల్లా 250 బిలియన్ డాలర్ల స్థాయికి హైదరాబాద్ ఫార్మా ఇండస్ట్రీ. హైదరాబాద్‌లో వరల్డ్ క్లాస్ ఫిల్మ్ సిటీని రాచకొండలో నిర్మిస్తాం. ఒలింపిక్స్ స్థాయి స్పోర్ట్స్ సిటీ కూడా నిర్మిస్తాం. హైదరాబాద్‌లో మరిన్ని ఐకానిక్ భవనాలు రావాల్సి ఉందన్నారు. రెండు, మూడేండ్లలో శంషాబాద్ మెట్రో లైన్ పూర్తి చేస్తాం అని కేటీఆర్ ప్రకటించారు. లక్డీకాపూల్ - బీహెచ్‌ఈఎల్, నాగోల్ -ఎల్బీనగర్ రూట్లలో మెట్రోకు కేంద్రం సాయం కోరాం. ఆ రెండు రూట్లలో ఫీజబులిటీ లేదని కేంద్రం లేఖ రాయడం దుర్మార్గం. మనం కట్టే పన్నుల్లో కూడా మనకు కేంద్రం మొండి చేయి చూపిస్తోంది. యూపీ లాంటి రాష్ట్రాలకు మెట్రోలు ఇస్తున్నారు. ప్రజా రవాణాకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం. హైదరాబాద్‌లో మెట్రో లైన్ 250 కిలోమీటర్లకు విస్తరిస్తాం. ఇప్పటి వరకు చూసిన అభివృద్ధి గోరంత.. చేయాల్సింది చాలా ఉంది అని కేటీఆర్ పేర్కొన్నారు.

# మునుగోడు బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

హాజరైన మంత్రి జగదీశ్వరెడ్డి









**నల్లగొండ, మార్చి 28 (సమసమాజం):** మునుగోడు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జరిగింది. ఉపఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటున్న సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి నల్లగొండ జిల్లా మంత్రిగా గుంతకండ్ల జగదీష్ రెడ్డి హాజరైయ్యారు. దేశంలో జరుగుతున్న అవినీతిపై ధ్వజమెత్తారు. మునుగోడు అభివృద్ధికి తోడ్పడే విధంగా అనేక సంక్షేమ పథకాలు ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. దేశంలో బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ నాయకత్వంలో ముందుకు వెళుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు, జెడ్పి ఛైర్మన్‌లు, జిల్లా నాయకులు, ఎంపిపిలు, జెడిటీసీలు, సర్పంచ్‌లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 500 కే గ్యాస్ పంపిణీ

## టీపీపీసీ ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి



**రంగారెడ్డి, మార్చి 28 (సమసమాజం):** ఇబ్రహీంపట్నం మండలం పెద్దతుండ్ల గ్రామంలో హాత్ సే హాత్ జోడో యాత్ర లో టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ, ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో గత 14సంవత్సరాలనుండి అధికారంలో ఉండి ఏం అభివృద్ధి చేసారో ఎమ్మెల్యే తెలపాలని అన్నారు. కేసీఆర్ అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేరలేదని కొత్త పింఛన్లు, కొత్త రేషన్ కార్డులు, డబుల్ బెడ్ రూమ్స్, దళితులకు ఇస్తా అన్న 3ఎకరాల భూమి ఇలా చెప్పుకుంటూ పోతే ఏ ఒక్కటి ఇవ్వలేదని మండిపడ్డారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వంటి గ్యాస్ 500రూపాయలకే గ్యాస్ ఇస్తామని, రేవంత్ రెడ్డి రెడ్డి నాయకత్వంలో మరో ఆరు నెలల్లో తెలంగాణ రాష్టంలో కాంగ్రెస్ జండా ఎగరడం ఖాయం అని అన్నారు.మల్ రెడ్డి రంగారెడ్డి సమక్షంలో పెద్ద తుండ్ల గ్రామ యువకులు సిపిఎం,వివిధ పార్టీల 40మంది నాయకులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జడల రవీందర్, యాచారం మండల వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు,నాయకులు బోడ నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ లో ప్రధాని సమాధానం చెప్పలేక రాహుల్ అనర్హత వేటు

## జడ్పీటీసీ భూపతిగళ్ళ మహిపాల్



**ఇబ్రహింపట్నం, మార్చి 28 (సమ సమాజం):** ఇబ్రహీంపట్నం నియోజ కవర్గం లోని ఎమ్మార్వో కార్యాలయం ముందట కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయడానికి నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ అధ్యక్షుడు ఆకుల ఆనంద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇబ్రహీంపట్నం జడ్పిటిసి సభ్యులు భూపతి గళ్ళ మహిపాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలో బిజెపి పాలన ఎమర్జెన్సీని తలపిస్తుందని రాహుల్ గాంధీ శాసన సభ్యత్వం రద్దు పై సత్యాగ్రహ సంకల్ప దీక్ష కాంగ్రెస్ పార్టీ తో ప్రస్తుతం నాయకుల కంటే ఎక్కువగా ప్రజలకే అవసరం ఏర్పడిందని అన్నారు. దేశ ప్రజలందరూ కాంగ్రెస్ వైపు ఉన్నందుకే ఓర్వలేక బిజెపి పార్టీ తప్పుడు కేసులను పెడుతుందని అని అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ మంగమ్మ మాట్లాడుతూ, రాహుల్ గాంధీ పై అనర్హత వేటు వేయడం ప్రశ్నించే గొంతుకని నొక్కి వేయడమే అని అన్నారు. పార్లమెంటు ప్రజాస్వామ్యాన్ని బిజెపి కూని చేస్తుందని వ్యాఖ్యానించారు. ప్రతిపక్షాలను అణిచి వేయడమే లక్ష్యంగా బిజెపి పాలన ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి పార్టీ ప్రజల కోసం ప్రశ్నిస్తూ పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీ ని ఎదుర్కొనలేక అనర్హత వేటు వేశారని ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జడల రవీందర్ రెడ్డి తుర్కయంజాల్ మున్సిపాలిటీ కౌన్సిలర్, ఫ్లోర్ లీడర్ కొత్త కురుమ మంగమ్మ శివకుమార్, ఇబ్రహీంపట్నం కౌన్సిలర్ ఆకుల మమత ఆనంద్, మంకాల దాసు, యాచారం మండలం వైస్ ఎంపీపీశ్రీనివాస్ రెడ్డి ,కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చెన్నై సూపర్ కింగ్స్‌కు భారీ ఎదురుదెబ్బ

## బౌలింగ్‌కు దూరంగా ఆల్‌రౌండర్ బెన్ స్టోక్స్



**చెన్నై, మార్చి 28 (సమసమాజం):** ప్రపంచ క్రికెట్ ప్రేమికులంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ మరో రెండు రోజుల్లో ప్రారంభం కాబోతోంది. జట్లన్నీ ఇప్పటికే ప్రాక్టీస్‌లో మునిగి తేలుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా, చెన్నై సూపర్ కింగ్స్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఈ ఐపీఎల్‌లో ప్రారంభంలో కొన్ని మ్యాచుల్లో ఆల్‌రౌండర్ బెన్ స్టోక్స్ బౌలింగ్‌కు దూరంగా ఉండనున్నాడు. గతేడాది డిసెంబరులో జరిగిన మినీ వేలంలో స్టోక్స్‌ను చెన్నై రూ. 16.25 కోట్లకు కొనుగోలు చేసింది. ఇంగ్లండ్ జట్టు ఇటీవల న్యూజిలాండ్‌లో పర్యటించిన సమయంలో ఈ స్టార్ ఆల్‌రౌండర్ పూర్తిస్థాయిలో ఫిట్‌గా లేడు. వెల్లింగ్టన్‌లో జరిగిన రెండో టెస్టులో రెండు ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేయగలిగాడు. ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ ఒక్క పరుగు తేడాతో ఓటమి పాలైంది. మ్యాచ్ అనంతరం 31 ఏళ్ల స్టోక్స్ మాట్లాడుతూ.. తాను అబద్ధం చెప్పాలనుకోవడం లేదని, కోరుకున్నట్టుగా ప్రదర్శన చేయకుండా ఏదో తనను వెనక్కి లాగుతోందని, ఇది తనను తీవ్రంగా నిరాశ పరిచిందని చెప్పుకొచ్చాడు. ఎడమ మోకాలికి గాయంతో బాధపడుతున్న స్టోక్స్ యాషెస్ సిరీస్‌కు ముందు కార్టిసోన్ ఇంజెక్షన్ తీసుకున్న తర్వాత మాత్రమే ఐపీఎల్‌లో బ్యాటర్‌గా బరిలోకి దిగుతాడని సమాచారం. జూన్‌లో యాషెస్ సిరీస్ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో అతడిపై పని భారాన్ని తగ్గించేందుకు ఇంగ్లండ్ బోర్డు వైద్య సిబ్బంది, చెన్నై సూపర్ కింగ్స్ వైద్యులతో కలిసి పని చేస్తున్నారు. ఈ విషయాన్ని సూపర్ కింగ్స్ బ్యాటింగ్ కోచ్ హస్సీ కూడా ధ్రువీకరించాడు. స్టోక్స్ ముందు బ్యాటింగ్‌తోనే ఐపీఎల్‌ను ప్రారంభిస్తాడని, అతడి బౌలింగ్ కోసం వేచి చూడాల్సి ఉంటుందని అన్నాడు. ప్రస్తుతానికైతే అతడు బ్యాటింగ్ మాత్రమే చేయగలడని, ఇది వందశాతం పక్కా అని అన్నారు. అయితే, టోర్నీలో ఏదో ఒక దశలో అతడి బౌలింగును మనం చూడగలుగుతామని హస్సీ అన్నాడు.

### భారత్చేరుకున్న జోస బట్లర్

#### వెల్లడించిన రాజస్థాన్ రాయల్స్

**న్యూఢిల్లీ,మార్చి 28 (సమసమాజం):** పదహారో సీజన్ ఐపీఎల్ కోసం ఇంగ్లండ్ వన్డే జట్టు కెప్టెన్ జోస్ బట్లర్ భారత్ చేరుకున్నాడు. అతడు ఇండియాకు వచ్చిన వీడియోను రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంఛైజీ సోషల్‌మీడియాలో పోస్ట్ చేసింది. ఆ వీడియోలో బట్లర్.. 'యుజీ (యుజువేంద్ర చాహల్) ఎక్కడ?' అని అంటాడు. 15వ సీజన్‌లో ఓపెనర్‌గా బరిలోకి దిగిన బట్లర్ విధ్వంసక ఇన్నింగ్స్‌లతో రాజస్థాన్‌ను ఎన్నోమ్యాచుల్లో గెలిపించాడు. 17 మ్యాచుల్లో 863పరుగులు చేసి ఆ ఆరెంజ్ క్యాప్ అందుకున్నాడు. ఆకాశమే హద్దుగా చెలగేగిన అతను నాలుగు సెంచరీలు, నాలుగు అర్ధ శతకాలు బాదాడు. 149.05 స్ట్రయిక్ రేటుతో ఆడిన ఈ హిట్టర్ శాంసన్ సేన ఫైనల్ చేరడంలో బట్లర్ కీలక పాత్ర పోషించాడు. ఫైనల్లో గుజరాత్ టైటాన్స్ 7 వికెట్ల తేడాతో గెలుపొందింది. దాంతో, రాజస్థాన్ రన్నరప్‌తో సరిపెట్టుకుంది. ఈసీజన్ ఐపీఎల్ మార్చి 31న ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్ కింగ్స్ తలపడనున్నాయి. రాజస్థాన్ జట్టు ఏప్రిల్ 2న ఈ సీజన్ తొలి మ్యాచ్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్‌ను ఢీ కొట్టనుంది.

# ఐపిఎల్‌కు క్రికెటర్ల కసరత్తు

## 16వ సీజన్‌కు అంతా రెడీ

## ఢిల్లీ కేపిటల్స్ కెప్టెన్ వార్నర్‌కు పరీక్ష




**న్యూఢిల్లీ,మార్చి 28 (సమసమాజం):** ఇండియన్ ప్రీమియర్ లీగ్ 16వ సీజన్‌కు అంతా రెడీ అయింది. జట్లు అన్నీ ప్రాక్టీస్‌లో మునిగి తేలుతున్నాయి. ఈసారైనా కప్పుకొట్టాలని ఢిల్లీ కేపిటల్స్ పట్టుదలగా ఉంది. గత నాలుగేళ్లుగా చక్కని పోరాట పటిమ కనబరుస్తున్నప్పటికీ టైటిల్ మాత్రం అందని ద్రాక్షగానే మారింది. జేఎస్ డబ్ల్యూ, జీఎంఆర్ గ్రూప్ యాజమాన్యంలోని ఢిల్లీ కేపిటల్స్ 2012 తర్వాత తొలిసారి 2019లో ప్లే ఆఫ్స్‌కు చేరింది. ఆ తర్వాత నిరాశాజనక ఆటతీరుతో ఇంటి ముఖం పట్టింది. 2020లో రన్నరప్‌గా నిలిచి సంతోషపడింది. 2021లో ప్లే ఆఫ్స్‌లో, గత సీజన్‌లో లీగ్ దశలోనే పోరాటాన్ని ముగించింది. గతేడాది డిసెంబరులో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఢిల్లీ కెప్టెన్ రిషభ్ పంత్ శస్త్రచికిత్స తర్వాత క్రమంగా కోలుకుంటున్నాడు. దీంతో ఈ లీగ్‌కు పూర్తిగా దూరమయ్యాడు. దీంతో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు వదిలించుకున్న డేవిడ్ వార్నర్ ను తీసుకోవడమే కాకుండా ఇప్పుడతడిని కెప్టెన్‌గా నియమించింది. 2016లో వార్నర్ సారథ్యంలోని హైదరాబాద్ జట్టు ట్రోఫీని ఎగరేసుకుపోయింది. అయితే, ఆ తర్వాత వార్నర్ ప్రదర్శన దిగజారడంతో 2021లో వార్నర్‌ను పక్కనపెట్టి కెప్టెన్సీని కేన్ విలియమ్సన్‌కు అప్పగించింది. ఆ తర్వాత వార్నర్‌కు, హైదరాబాద్ ఫ్రాంచైజీకి మధ్య కుదరకపోవడంతో వార్నర్‌ను వదులుకుంది. దీంతో ఢిల్లీ కేపిటల్స్ జట్టు వేలంలో అతడిని దక్కించుకుంది. పంత్ స్థానంలో జట్టుకు కెప్టెన్‌గా ఎన్నికైన వార్నర్.. ఈ సీజన్‌లో చెలరేగి జట్టుకు ట్రోఫీ అందించాలని గట్టి పట్టుదలగా ఉన్నాడు. ఓపెనర్‌గా వార్నర్ 12 మ్యాచుల్లో ఏకంగా 432 పరుగులు చేశాడు. అత్యధిక వ్యక్తిగత స్కోరు 92 నాటౌట్. ఈసారి ఢిల్లీ జట్టు తమ మిడిలార్డర్‌ను బలోపేతం చేసుకుంది. ఇంగ్లండ్ ఆటగాడు ఫిల్ సాల్ట్, గతేడాది జరిగిన టీ20 ప్రపంచకప్‌లో సెంచరీ సాధించిన దక్షిణాఫ్రికా ప్లేయర్ రిలీ రోసోలను తీసుకుంది. పంత్ అందుబాటులో లేకపోవడంతో అతడి స్థానంలో సాల్ట్ వికెట్ కీపర్‌గా వ్యవహరించే అవకాశం ఉంది. వీరితోపాటు సర్ఫరాజ్ ఖాన్, మిచెల్ మార్ష్‌లను తీసుకోవడం ద్వారా జట్టును మరింత బలోపేతం చేసుకుంది. నెదర్లాండ్స్‌తో వన్డే సిరీస్ ముగిసిన తర్వాత దక్షిణాఫ్రికా స్టార్ ప్లేయర్లు అన్రిక్ నోకియా, లుంగి ఎంగిడి ఏప్రిల్ 3న జట్టుతో కలుస్తారు. ఢిల్లీ కేపిటల్స్ ఏప్రిల్ 1న తన తొలి మ్యాచ్ ఆడుతుంది. అదే నెల 4న రెండో మ్యాచ్ ఆడుతుంది. దీంతో, ఈ సౌతాఫ్రికా ఆటగాళ్లు ఇద్దరూ తొలి రెండు మ్యాచ్‌లను మిస్సయినట్టే.




# మంచి కథా బలం ఉన్న సినిమాలు




## రంగమార్తాండ, బలగం సినిమాలకు ఫిదా

సినీ

జనాల అభిరుచి మారింది మారుతూ వస్తోంది. గొప్ప సినిమా మాత్రమే సరిపోదు అంతే గొప్పగా చెప్పాలి. అప్పుడే అది ప్రేక్షకులకు నచ్చుతుంది. మంచి సినిమా తీశామని మూవీ మేకర్స్ అనుకుంటే సరిపోదు ఆ మంచి మూవీ ఎంత మంచిగా నడిపించామనేది కూడా ముఖ్యమే. ఇది మరోసారి రుజువు అయింది తాజాగా. సీనియర్ దర్శకుడు కృష్ణవంశీ తెరకెక్కించిన మూవీ రంగమార్తాండ. మంచి పాజిటివ్ టాక్ అందుకుంది. పేరుమోసిన దర్శకుడు పేరు మోసిన నటులు అప్పటికే మంచి హిట్ అందుకున్న స్టోరీ. అయినా రంగమార్తాండకు కలెక్షన్లు లేవు. ఒకటీ రెండు చోట్ల తప్పించి ఎక్కడా పెద్దగా ఆడిన దాఖలాలు కనిపించడం లేదు. మరి రంగమార్తాండ సినిమా బాలేదా నెగెటివ్ టాక్ వచ్చిందా అంటే అదీ కాదు. ఎందుకంటే బలగం మూవీ కంటే ఒకింత ఎక్కువ ప్రశంసలే దక్కాయి. కానీ కలెక్షన్లలో అది కనిపించడం లేదు. రియాలిటీలో రంగమార్తాండ అట్టర్ ఫ్లాప్ గా నిలిచింది. మరోవైపు కమెడియన్ వేణు యెల్దండి తెరకెక్కించిన బలగం మూవీ మంచి పాజిటివ్ టాక్ అందుకుంది. ఈ డైరెక్టర్ కు ఇదే మొదటి సినిమా నటీనటులు కూడా పెద్దగా తెలిసిన వారు కాదు. చాలా వరకు కొత్త వారే. కథ కూడా కొత్తదే. కానీ సంస్కృతి సాంప్రదాయాలను కళ్లకు కట్టినట్లు చూపించడంలో దర్శకుడు సఫలం అయ్యాడు. కట్ చేస్తే సూపర్ హిట్ అందుకుంది. కలెక్షన్లు కూడా జోరుగా వస్తున్నాయి. ఒకవైపు ఓటీటీలో విడుదల అయినప్పటికీ.. ఇప్పటికీ థియేటర్లలో ఫుల్ జోష్ తో నడుస్తోంది. ఈ రెండింటి నుండి తెలుస్తుంది ఏమిటంటే.. జనాలు కొత్త సినిమాలను రానెస్ ఉన్న సినిమాలను సంస్కృతి సాంప్రదాయాలకు పట్టం కట్టే సినిమాలను ఇష్టపడు తున్నారు. కానీ ఆ కథ చెప్పే తీరు కూడా బాగుంటేనే కలెక్షన్ల రూపంలో వారి ప్రేమను చూపిస్తున్నారు. రంగమార్తాండ సినిమా విడుదలకు ముందు పలు స్పెషల్ షోలో వేశారు. సినీ ప్రముఖులకు విశ్లేషకులు సినిమా చూపించారు. రంగమార్తాండ చూసిన వారంతా సినిమా బాగుంది కానీ కలెక్షన్లు రావని చెప్పేశారట. ఆ మాటలే ఇప్పుడు నిజం అయ్యాయని విశ్లేషకులు చెబుతున్నారు.

# అల్లు అర్జున్ 20 ఏళ్ల ప్రస్థానం

## పుష్పతో పతాకస్థాయికి నటన



అల్లు అర్జున్ .. పేరు చెబితే అభిమానులు ఊగిపోతారు... అనని సినిమాలు ఒక ఎత్తయితే పుష్ప అల్లు అర్జున్ రేంజ్‌ను మార్చేసింది. అర్జున్ సినిమా ప్రస్థానం 20 ఏళ్ళు పూర్తి చేసుకుంది. ఒకటి రెండు సినిమాల్లో చిన్న పాత్రల్లో కనపడినా, కథానాయకుడిగా మాత్రం మొదటి సినిమా 'గంగోత్రి' దర్శక దిగ్గజం కె. రాఘవేంద్రరావు దర్శకుడిగా భాధ్యతలు తీసుకుంటే, అల్లు అర్జున్ తండ్రి మెగా నిర్మాత అల్లు అరవింద్ , ఇంకో అగ్ర నిర్మాత సి. అశ్విని దత్ ఈ సినిమాని నిర్మించారు. అప్పట్లో చిన్నికృష్ణ కథ అంటేనే సూపర్ హిట్, టాప్ రైటర్, ఈ 'గంగోత్రి' సినిమాకి అతనే కథ అందించాడు. ఈ సినిమాలో పాటలు కూడా అంతే పెద్ద హిట్ అయ్యాయి. అలా అల్లు అర్జున్ మెల్ల మెల్లగా తన స్టార్ డమ్‌ని, అభిమానులని పెంచుకుంటూ వెళ్ళాడు. మొదట్లో తెలుగు వాళ్ళకే పరిమితం అయిన అల్లు అర్జున్, తరువాత కేరళ ప్రేక్షకులకి దగ్గరయ్యాడు. వాళ్ళు అల్లు అర్జున్ సినిమాలని చాలా క్రేజీ గా చూసేవారు. అందుకే మలయాళం ప్రేక్షకులకి మాత్ర అల్లు అర్జున్ పేరు మల్లు అర్జున్ అయింది. 'వేదం', 'పరుగు' అలాగే అల్లు అర్జున్ కామెడీ కూడా బాగా పండించగలడు అని చెప్పే సినిమా 'హ్యాపీ'. ఇలా ఒక్క కమర్షియల్ సినిమాలే కాకుండా, తాను ఎటువంటి రోల్ ని అయినా చెయ్యగలను అని ప్రూవ్ చేసే సినిమాలు చాలానే చేసాడు అల్లు అర్జున్. ఇంక తెలుగు సినిమా పరిశ్రమలో మొట్ట మొదటి సారి సిక్స్ ప్యాక్ బాడీ చూపించింది అల్లు అర్జున్ కావటం విశేషం. పూరి జగన్నాథ్ దర్శకత్వం లో వచ్చిన ఈ 'దేశముదురు' సినిమా అప్పట్లో ఒక పెద్ద సంచలనం. అప్పట్లో హిందీ నటులు మాత్రమే ఈ బాడీ ఫిజిక్ ని చూపించేవారు, వాళ్ళకి పోటీగా అల్లు అర్జున్ తెలుగు నటులు కూడా మంచి ఫిజిక్ చూపించగలరు అని చాటిచెప్పే చిత్రమే 'దేశముదురు'. అందులో అల్లు అర్జున్ సిక్స్ ప్యాక్ చూసి అప్పట్లో యువత అతనికి అభిమానులుగా మారారు అనటం లో ఎట్టి సందేహం లేదు.అతని పేరు మీదే ఒక సినిమా 'బన్నీ' అని పెట్టి తీసిన ఘనత కూడా అల్లు అర్జున్ కె దక్కుతుంది. వి.వి. వినాయక్ దీనికి దర్శకుడు, ఇది ఒక పెద్ద హిట్ అయిన సినిమా. ఇవన్నీ ఒక ఎత్తు అయితే బన్నీకి ఇద్దరు దర్శకులు స్పెషల్ గా వున్నారు ఒకరు సుకుమార్, ఇంకొకరు త్రివిక్రమ్ శ్రీనివాస్ . ఈ ఇద్దరితో ప్రత్యేక అనుబంధం వుంది అల్లు అర్జున్ కి. సుకుమార్, బన్నీ తో 'ఆర్య' సినిమా తీసి బన్నీని స్టార్ ని చేసాడు. అదే సుకుమార్ మళ్ళీ 'ఆర్య 2' సినిమా కూడా తీసి అందులో అల్లు అర్జున్ ని ఒక వైవిధ్యం అయిన పాత్రలో చూపించాడు. ఈ రెండూ ఒక ఎత్తు అయితే గత సంవత్సరం విడుదల అయిన 'పుష్ప' అర్జున్ కెరీర్ ని, ఇమేజ్ ని మొత్తం మార్చేసింది. ఈ సినిమా అల్లు అర్జున్ ని ఎక్కడికో తీసుకెళ్ళిపోయింది, ప్రపంచం అంత అల్లు అర్జున్ ఈ సినిమాలో చెప్పిన ఒక డైలాగ్ 'తగ్గేదే లే' కి ఫిదా అయిపోయారు. ఇప్పుడు అల్లు అర్జున్ ఒక గ్లోబల్ ఐకాన్ అయిపోయాడు ఈ సినిమాతో. అందుకే సుకుమార్ అంటే భక్తి, గౌరవం అల్లు అర్జున్ జీవితంలో ఒక స్పెషల్ వ్యక్తి అతను. అలాగే ఇంకో దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్. ఇతనితో మొదట 'జులాయి' సినిమా పెద్ద విజయం సాధించింది. అలాగే తరువాత రెండో సినిమా 'సన్నాఫ్ సత్యమూర్తి' కి కలిశారు ఈ ఇద్దరూ. మళ్ళీ మరొక విజయం. ముచ్చటగా మూడో సారి 'అల వైకుంఠపురం లో' సినిమా కి కూడా ఇద్దరూ కలిశారు. ఈ మూడో సినిమా అయితే ఒక పెద్ద సంచలనం, ఇండస్ట్రీ హిట్ అయింది.'గంగోత్రి' నుండి చిన్నగా మొదలుపెట్టి ఈ 20 ఏళ్లలో సైలెంట్ గా ఏ ఆర్భాటాలు లేకుండా ప్రపంచ స్థాయికి ఈరోజు ఎదిగాడు అల్లు అర్జున్ అంటే అతని కష్టం ఎంత ఉందో అర్ధం అవుతోంది.సినిమా చూస్తున్నప్పుడు అతని కష్టం తెర మీద కనిపిస్తుంది. అందుకే అంత పెద్ద స్థాయిలో ఈరోజు ప్రపంచం అంతా అల్లు అర్జున్ ని గ్లోబల్ ఐకాన్ గా చూస్తోంది. డాన్సులో, నటనలో, యాక్షన్ లో, స్టైలిష్ లో ఎన్నో వాటికి ఐకాన్ అయ్యాడు అల్లు అర్జున్. అలాగే అతని రాబోయే సినిమా 'పుష్ప 2' ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్నారు ప్రేక్షకులు.

# ఏడాదిపాటు దుమ్ము ధూళితో సహవాసం

## దసరా షూటింగ్‌పై నాని అనుభవం




నాని హీరోగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'దసరా' చిత్రం 30న విడుదల కాబోతోంది. ఇప్పటికే పాటలు అదరగొట్టాయి. కీర్తి సురేష్ హీరోయిన్. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో మార్చి 30న రిలీజ్ కానుంది. ఆదివారం సాయంత్రం అనంతపురంలో ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈసందర్భంగా నాని మాట్లాడుతూ 'ఇన్ని రోజులు మిమ్మల్ని మెప్పించే మాస్ చూసి ఉంటారు. 'దసరా'తో మీ మనసుకు హత్తుకునే మాస్ చూపిస్తాను. ఇది నా ప్రామిస్. కళ్ళల్లో చిన్న గ్లిట్టర్‌తో విజిల్స్ వేసే ఆనందం దసరాతో ఎక్స్‌పీరియన్స్ చేస్తారు. దసరా నా మనసుకు దగ్గరైన సినిమా. ఏడాది కాలం దమ్ము ధూళిలో చాలా కష్టాలు పడి టీం అంతా హార్డ్ వర్క్ చేశాం. ఇలాంటి గొప్ప ప్రాజెక్టని రూపొందించిన నిర్మాత సుధాకర్, దర్శకుడు శ్రీకాంత్‌కి థ్యాంక్స్' అని చెప్పాడు.కీర్తి సురేష్ మాట్లాడుతూ 'నాని, నేను కలిసి 'నేను లోకల్' సినిమా చేశాం. కానీ నాకు 'దసరా'నే లోకల్ అనిపిస్తుంది. నాని నా బెస్ట్ ఫ్రెండ్, బెస్ట్ కో యాక్టర్. ఈ సినిమాతో అందరికీ వెన్నెలగా గుర్తుంటాను' అని చెప్పింది. నటుడు దీక్షిత్ శెట్టి, ఆర్ట్ డైరెక్టర్ అవినాష్ కొల్లా, లిరిక్ రైటర్ కాసర్ల శ్యామ్ సహా టీమ్ అంతా పాల్గొన్నారు.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **Panidhar PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
RNI.TELTEL/2016/ 73311, Cell:8464816456 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in